


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 262 | శుక్రవారం.26-12-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## సదైవ్ అటల్' వద్ద దేశాధ్యక్షురాలు ముర్ము, ప్రధాని

ఢిల్లీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా గురువారం ఆయన స్మారక చిహ్నం 'సదైవ్ అటల్' వద్ద జరిగిన ప్రార్థన కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు జె.పి. నడ్డా, నిర్మలా సీతారామన్, ఎన్డీఏ మిత్రపక్షం జె.డి.-యు నాయకుడు, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.వాజ్‌పేయి వ్యక్తిత్వం, కృషి నాయకత్వం దేశ సమగ్ర అభివృద్ధికి మార్గదర్శక వెలుగుగా కొనసాగుతాయని ప్రధానమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.

# కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం హామీ నెరవేర్చండి

- కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి
- సూక్ష్మ నీటి సాగు విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పలు వినతులు
- రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు వివరించిన సీఎం



**అమరావతి, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వ్యవసాయం-అనుబంధ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించేలా కేంద్రం మరింతగా సహకరించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డుతో సహా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం-2014, షెడ్యూల్ 13లో పేర్కొన్నట్టుగా రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి రూ.2,585 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను వ్యవసాయ పరిశోధన, విద్య విభాగానికి సమర్పించినట్లు చెప్పారు.

**ఉత్తమ విధానాలతో వృద్ధి సాధించాం**మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను, అనుసరిస్తున్న విధానాలను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయం-అనుబంధ రంగాల్లో 10.70 శాతం వృద్ధి నమోదు చేసినట్టు తెలిపిన ముఖ్యమంత్రి... ఇందుకోసం పంచ సూత్రాల ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతుపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు.

**వ్యవసాయాభివృద్ధికి సహకరించాలంటూ చేసిన వినతులివే..**అమరావతి పర్యటనలో భాగంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి ఈ మేరకు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి అగ్రికల్చర్ యూనివర్శిటీతో సహా సీఎం సమర్పించిన **వినతి పత్రంలో అంశాలివే...**పీఎం ఆర్కేవీవై-పీడీఎంసీ పథకం కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలి.అరటి పంట రవాణాలో నష్టాలు తగ్గించేందుకు, మార్కెట్ యాక్సెస్ పెంచేందుకు రైల్వే వ్యాగన్ల ద్వారా అరటి రవాణాకు సబ్సిడీ కల్పించాలి.కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధి కోసం రూ.200 కోట్ల అంచనా వ్యయంతో కొబ్బరి పార్క్ ఏర్పాటుకు అనుమతి.పట్టు పురుగుల పెంపకం షెడ్లకు 2025-26 నుంచి నిలిచిపోయిన 'వీబీ జీ రామ్ జీ' కింద సాయం.ప్రకృతి సాగులో శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత కల్పించాలి.పీఎం-ప్రణామ్ కింద నిధుల విడుదలను వేగవంతం చేయాలి.ఎన్ఎంఎన్ఎఫ్ 2026-27 సంవత్సరానికి 10,000 సహజ సాగు క్లస్టర్లకు అనుమతి ఇవ్వాలి. 2025-26లో మంజూరైన 5,000 క్లస్టర్ల నిర్వహణ ఖర్చులు కేంద్రం భరించాలి. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రైతులు సహజ సాగు అమలు చేస్తున్న నేపథ్యంలో, వచ్చే ఐదేళ్లలో 20,000 అదనపు క్లస్టర్ల కేటాయించాలి.ఆంధ్రప్రదేశ్‌ను సహజ సాగుకు జాతీయ వనరుల రాష్ట్రంగా ప్రకటించాలి.విజయవాడ, అమరావతిలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్ ఏర్పాటు చేయాలి.పులికాట్ సరస్సు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చాలి.ఆపరేషన్ గ్రీన్స్ కింద ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.19.05 కోట్ల నిధుల విడుదల చేయాలి.ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్లకు అనుమతులివ్వాలిఎన్ఐఎఫ్‌టీఈఎం ప్రాంతీయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి. ఏ ఎ మార్క్‌ఫెడ్ ద్వారా 20 మిలియన్ కిలోల హెచ్డీ బర్లీ పొగాకు సేకరణకు రూ.150 కోట్ల సాయం చేయాలి. రాష్ట్రంలో మ్యాంగో బోర్డు, ఐసీఏఆర్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటుకు అనుమతివ్వాలి.ఎన్ఎఫ్‌డీబీ అమరావతికి తరలించాలి.పీఎంఎంఎస్‌వై కింద సబ్సిడీ 60 శాతానికి పెంచాలి.అమరావతిలో అఖిల భారత రొయ్యల సమాఖ్య ఏర్పాటు చేయాలి.

# వాజ్‌పేయికి ఘన నివాళులు అర్పించిన గవర్నర్



**విజయవాడ, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా గురువారం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఘన నివాళులర్పించారు. ఈ సందరరేగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ వాజ్‌పేయి గొప్ప వక్త, కవి మరియు సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుబడిన పరిపాలన దక్షకుడు అని అన్నారు. గ్రామాలను రహదారులకు అనుసంధానించే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానించే స్వర్ణచతుర్భుజ్ ప్రాజెక్టు లాంటి అనేక సేవలను వాజ్‌పేయి దేశానికి అందించారని గవర్నర్ అన్నారు.

గవర్నర్ జాయింట్ సెక్రటరీ పి.ఎస్. సూర్య ప్రకాష్, లోక్ భవన్ అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణంలో మరో కీలక ఘట్టం.. హైకోర్టు పనులు మొదలు

- అమరావతిలో హైకోర్టు నూతన భవన నిర్మాణ పనులకు శ్రీకారం
- 2027 నాటికి నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ వెల్లడి
- 27 అంతస్తులతో ఐకానిక్ భవనంగా నిర్మాణం
- మొత్తం 52 కోర్టు హాళ్లు, 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం



**అమరావతి, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన, శాశ్వత భవన నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. 2027 నాటికి ఈ ఐకానిక్ భవనాన్ని పూర్తి చేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాఫ్ట్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు భవనాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండు బేస్‌మెంట్ అంతస్తులు, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొత్తం 27 అంతస్తులతో ఈ నిర్మాణం ఉంటుందని వివరించారు .సుమారు 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 52 కోర్టు హాళ్లతో ఈ భవనాన్ని డిజైన్ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ భారీ నిర్మాణం కోసం దాదాపు 45 వేల టన్నుల స్టీల్‌ను వినియోగిస్తున్నట్లు చెప్పారు. హైకోర్టు పనులు ప్రారంభం కావడం రాజధాని నిర్మాణంలో ఒక చారిత్రక ఘట్టమని మంత్రి నారాయణ అభివర్ణించారు.

# పులివెందుల చర్చిలో జగన్ కుటుంబం ప్రత్యేక ప్రార్థనలు

సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ సీఎం
తల్లి విజయమ్మ, భార్య భారతితో కలిసి హాజరు
చర్చి బయట వేచి ఉన్న అభిమానులకు అభివాదం,
క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ చీఫ్

**పులివెందుల డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పులివెందులలో సందడి చేశారు. గురువారం ఉదయం స్థానిక సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా జగన్ తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య వైఎస్ భారతి రెడ్డితో కలిసి చర్చికి చేరుకున్నారు. వారితో పాటు మరికొందరు కుటుంబ సభ్యులు కూడా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జగన్ చర్చి వెలుపల వేచి ఉన్న అభిమానులు, స్థానికులకు అభివాదం చేస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. జగన్ పర్యటన సందరరేగా పులివెందులకు వైసీపీ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చర్చి పరిసరాల్లో పటిష‘మైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఢిల్లీలో పూర్ కేటగిరీలో గాలి నాణ్యతలు



**న్యూఢిల్లీ** : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు కొంత మెరుగుపడ్డాయి. గురువారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 220 వద్ద నమోదైంది. వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఆనంద్ విహార్ ప్రాంతంలో వెరీ పూర్ కేటగిరీలో 308 వద్ద ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి సమీర్ యాప్ పేర్కొంది. ఈరోజు ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 22 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## కెనడాలో భారతీయ మహిళ హత్య..

కెనడాలో భారతీయ మహిళ హిమాన్షీ ఖురానా హత్యకు గురయ్యారు. ఈ కేసులో అనుమానితుడిగా భావిస్తున్న అబ్దుల్ గఫూరీ కోసం టొరెంటో పోలీసులు గాలిస్తున్నారు. ఈనెల 19న ఖురానా అదృశ్యమైనట్లు తొలుత పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరుసటి రోజు ఓ ఇంటిలో ఆమె మృతదేహాన్ని కనుగొన్నారు. ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా పోలీసులు దీన్ని హత్యగా

# క్రీస్తు మార్గం మంచి మార్గం

- ఏసు మార్గం మానవాళికి దిక్సూచి లాంటిది
- క్రీస్తు చూపిన ప్రేమ దయ కరుణ వంటి మంచి మార్గంలో మనమంతా నడవాలి

**నూజివీడు:డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు పట్టణములోని బేతేలు,ఆర్, ఆర్, పేట, సమతా నగర్. పలు పార్ధనా మందిరాలు మరియు కృష్ణ విలాస్ మండపంలో క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకులకు ప్రత్యేక అతిథిగా హాజరై భక్తులకు ఫాదర్స్, మరియు పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి కిస్మిస్ శుభాకాంక్షలు తెలిపారు.మొదటిగా మంత్రి కొలుసు పార్ధసారధి కి ఘనంగా స్వాగతం పలికిన చర్చి ఫాదర్స్ సిస్టర్స్ పార్టీ నాయకులు అనంతరం ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి భక్తులకు అందజేసిన మంత్రివర్యులు భక్తులకు క్రిస్టిమస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివృద్ధి సంక్షేమానికి రూ.150 కోట్లు కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ సంక్షేమానికి వారి అభివృద్ధికి జెరూసలేము యాత్రకు విదేశీ విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించిందని దాన్ని క్రిస్టియన్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని దానికి కావలసిన నా వంతు సహాయ సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు.క్రైస్తవుల కుటుంబాలు మంచి ప్రేమ గల వారని గుర్తుచేశారు. దేవుడు దృష్టిలో మానవులంతా సమానం ఎవరికి కావలసిన అవసరాలు వారికి పుట్టించినప్పుడే వారికి సమృద్ధిగా ఇస్తారని తెలిపారు. దేవుడి దయతో మాత్రమే ఈ పదవులు ప్రభుత్వాలు ఏర్పడతాయి అన్నారు. దేవుని మార్గంలో నడుస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ప్రభుత్వాన్ని కూడా ఆశీర్వదించాలని ఫాదర్స్ ను, కోరారు. గతంలో 255 క్రైస్తవ మందిరాలకు బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం కూడా మాదే అన్నారు గతంలో క్రిస్టియన్ సోదరులకు అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఇచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని తెలిపారు.ఏసు దయ, ప్రేమ, కరుణ సుగుణాలు కల్గిన దేవుడని అటువంటి మార్గంలో మనమంతా నడిచి లోకం అంతా ప్రేమతో నింపి,మంచి సమ సమాజాన్ని నిర్మించాలని అన్నారు.ప్రభు ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి అన్నారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్ధించానన్నారు , ప్రభు వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి.నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగులు నింపాలని విజయాలు సిద్ధించాలని ప్రభువును ఆకాంక్షించానన్నారు ప్రభు వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు .క్రీస్తు వారి ఆశీస్సులతో పాడి పంటలు బాగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి.ప్రభు వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకు లు తెలుగుదేశం కూటమి నాయకులు చర్చి ఫాదర్లు సిస్టర్స్, చర్చి, పెద్దలు,సి, ఎచ్, దుర్గాప్రసాద్,రఘు, ఆది,వాసు, చందు, ఇళయరాజా, రమేష్, తదితరులు ప్రభు వారి ఆశీస్సులు పొందారు.



# చంద్రుడిపై రష్యా అణువిద్యుత్ కేంద్రం



చంద్రుడిపై అన్వేషణలో భాగంగా పలు దేశాలు కీలక ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరో ముందడుగు వేసేందుకు రష్యా సిద్ధమవుతోంది. జాబిల్లిపై వచ్చే పదేళ్లలో విద్యుత్ కేంద్రం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తాము చేపడుతోన్న లూనార్ ప్రోగ్రామ్‌తో పాటు రష్యా-చైనా ఉమ్మడి పరిశోధనా కేంద్రానికి విద్యుత్ సరఫరా చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు వెల్లడించింది. చంద్రుడిపై 2036 నాటికి విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రచించినట్లు రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష పరిశోధనా సంస్థ రాస్కాస్మస్ వెల్లడించింది. ఇందుకోసం ఏరోస్పేస్ కంపెనీ లావొచ్‌కిన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. రోవర్లు, అబ్జర్వేటరీ, రష్యా-చైనా సంయుక్త పరిశోధనా కేంద్రంతో పాటు తమ సొంత లూనార్ ప్రోగ్రామ్‌కు విద్యుత్‌ను అందించడమే ఈ ప్రాజెక్టు ఉద్దేశమని పేర్కొంది. అయితే, అది అణువిద్యుత్ కేంద్రమేనని వార్తలు వస్తున్నప్పటికీ.. రష్యా సంస్థ నుంచి దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.అంతరిక్ష పరిశోధనల్లో ముందున్న రష్యా.. తమ వ్యోమగామి యూరి గగారిన్‌ను 1961లోనే అంతరిక్షంలోకి పంపించింది. కానీ, కొన్ని దశాబ్దాలుగా అమెరికా, చైనాల కంటే కాస్త వెనకబడినట్లు కనిపిస్తోంది.

# గొప్ప మానవతావాది "మెట్ల"

## మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాళులు



**అమలాపురం, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి దివంగత మెట్ల సత్యనారాయణ రావు గొప్ప మానవతావాదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మెట్ల సత్యనారాయణ రావు వర్ధంతి సందర్భంగా అమలాపురంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మెట్ల సత్యనారాయణ రావు పార్టీకి అందించిన సేవలను స్మరించారు. ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ప్రజాస్వామ్య బలోపేతానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.సాధారణ కార్యకర్త నుంచి నాయకుడిగా, మంత్రిగా ఎదిగి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన వ్యక్తని అన్నారు. పార్టీ పట్ల అంకితభావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవా భావం,ప్రతి కార్యకర్తకు ఆదర్శమని తెలిపారు. ఆ దివంగత నాయకుడి ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, వాసంశెట్టి చినబాబు, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, బీజేపీ పూర్వ జిల్లా అధ్యక్షుడు యాళ్ళ వెంకటరామ మోహన్ రావు, బీజేపీ పూర్వ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు,జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీను,జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకర సాయి,అరిగెల తేజ వెంకటేష్, బండి శ్రీనివాస్,కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సైకిల్ పై శబరిమల యాత్ర



**విస్సన్నపేట డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ ప్రాంగణం నుండి శ్రీ అయ్యప్ప జ్యోతి పీఠం స్వాములు ఇరుముడి కట్టుకొని శభరిమల సైకిళ్లు పై బయలు దేరి వెళ్ళినారు. మొదటి భాగంలో( ముందు )భక్తి భాగం- నేతి కొబ్బరికాయ అటుకులు బెల్లం జీడిపప్పు ఎండు ద్రాక్ష యాలకులు పసుపు కుంకుమ గంధం అగరవత్తులు కర్పూరం వంటివి ఉంటాయని రెండవ భాగంలో( వెనుక) శ్రద్ధ భాగం - ప్రయాణానికి అవసరమైన బియ్యం పప్పు నూనె ఉప్పు మిరపకాయలు జాకెట్ ముక్కలు తువాళ్లు వంటివి ఉంటాయని ఇవే స్వామికి అభిషేకానికి మరియు ప్రయాణానికి ఉపయోగపడతాయన్నారు. స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ బయలుదేరని అయ్యప్ప లకు గురుస్వాములు కోసూరు ప్రసాద్ స్వామి. నెక్కలపు వెంకట కుటుంబరావు స్వామి. మాచిన అరవింద్ స్వామి. పీఠం స్వాములందరు ప్రత్యేక పూజలు చేసి వీరికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# పోటీ పరీక్షల్లో శ్యామ్ అగ్రగామిగా నిలవాలి

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**కాకినాడ, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోటీ పరీక్షలకు సంబంధించి అన్ని విభాగాల్లో కాకినాడకు చెందిన శ్యామ్ ఇనిస్టిట్యూట్ అగ్రగామిగా నిలవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ ఏడాది వివిధ పరీక్షల్లో గణనీయమైన ఫలితాలు సాధించిందని అదే తరహాలో శ్యామ్ ఖ్యాతి జాతీయ స్థాయికి చేరాలని ఎంపీ తంగెళ్ల అన్నారు. గురువారం శ్యామ్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజికల్ గ్రౌండ్ను ఎంపీ తంగెళ్లతో పాటుగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల ట్రైనింగ్ విభాగాలను పరిశీలించారు. శ్యామ్ ఇన్స్టిట్యూట్ దినదినాభివృద్ధి చెందాలని తంగెళ్ల, రాజశేఖర్, నానాజీలు కోరారు. శ్యామ్ సంస్థలో విద్యార్థులను ప్రతిభావంతులుగాను, ఉన్నత ఉద్యోగ అవకాశాల్లో తీర్చిదిద్దుతున్న డైరెక్టర్ శ్యామ్ అతని బృందాన్ని కాకినాడ జిల్లా పోలీస్ అదనపు ఎస్పి ఎ శ్రీనివాసరావు అభినందించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి నేత తొండెపు దశరథ జనార్ధన్ కు ఘన స్వాగతం పలికిన టిడిపి పెద్దలు



**విస్సన్నపేట డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో కమ్మ సేవా సమితి కళ్యాణమండపం స్ఫూర్తిదాత దివంగత వీరమాచినేని అమరేంద్ర ప్రసాద్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు తొండపు దశరథ జనార్ధన్ కు టిడిపి పెద్దలు ఘన స్వాగతం పలికారు. కమ్మ సేవా సమితి అధ్యక్షులు చలసాని వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు నెక్కలపు వెంకటేశ్వరరావు అలియాస్ బద్దె ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గొట్టెటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఎన్ఆర్ఐ గిరిబాబు, జిల్లా టిడిపి కోశాధికారి నాదెళ్ల నాగమణి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను ), తెల్లదేవరపల్లి సహకార సంఘం అధ్యక్షులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాజా,శ్రీనివాస సిటీ కేబుల్ అధినేత కే చక్రవర్తి వల్లభనేని వెంకటేశ్వరరావు గరిమల భాస్కరరావు చెన్నారావు తదితరులు పట్టు శాలువాతో పూలదండలతో ఘన సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

# పార్లమెంటరీ టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ గా రెహమాన్ బేగ్ (పూలబాబు )



**పెడన డిసెంబర్ 25:(వార్తప్రభ ప్రతినిధి )**టీడీపీ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటులో పూల బాబుకు అవకాశం దక్కింది. పార్లమెంటరీ కమిటీలో మీడియా కోఆర్డినేటర్ గా ఆయన నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన అసలు పేరు రెహమాన్ బేగ్.. అలా అంటే ఎవరికీ తెలియదు. పూలబాబు అంటేనే అందరి కి నానుడి. పెడన పట్టణంలోనే కాకుండా జిల్లాపార్టీ లో ఆయన అందరికీ తెలుసు. గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ పదవి నిర్వహించే సమయంలో జరిగిన వివాదం రాష్ట్ర స్థాయికి వెళ్ళింది.ఆ సందర్భంగా ఆయన పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది.ఎవరితో.ఎందుకు ఎలా... అనేవి అప్రస్తుతం.సరే ప్రస్తుతానికి వస్తే జిల్లా పదవి లభించింది.

# నూటికో కోటికో ఒక్కరు





**విస్సన్నపేట డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కాలం నుండి దివంగత నాయకులు కృష్ణాజిల్లా సహకార సంఘం మాజీ డైరెక్టర్ వీరమాచినేని అమరేంద్ర ప్రసాద్ గ్రామీణ ప్రాంతం అయినా విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామవాసి అయిన పేదలను ఆదుకోవాలి అందరూ చదువుకోవాలి అని తపన పడే వారని నాటి ఆప్కాబ్ చైర్మన్ నేటి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు తొండెపు దశరథ జనార్ధన్ కొనియాడారు. కమ్మ కుల బాంధవులలో కోహినూరు వజ్రం అమరేంద్ర ప్రసాద్ అని ఆయన చెప్పారు. అమరేంద్ర ప్రసాద్ విగ్రహాన్ని దశరథ జనార్ధన్ ఆవిష్కరించారు. అనంతమైన మాట్లాడుతూ ఆయన లేని లోటు తెలుగుదేశం పార్టీకి భారీగా ఉన్నదని చెప్పారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వందలాది మంది హాజరు కావడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు ఆశయాలను నాటి నేటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రంలో పేదరికం లేకుండా అందరూ చదువుకోవాలి అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకునే వారిలో అగ్రగణ్యుడు వీరమాచినేని అమరేంద్రప్రసాద్ ఒకరన్నారు. ఆయన నేడు మన మధ్య లేకపోయిన ఆయన అందించిన విత్తనం కమ్మ సేవా సమితి తొలి అధ్యక్షుడిగా కళ్యాణ మండప నిర్మాణానికి ఆధ్యుడైన ఆయనకు మనమందరం రుణపడి ఉంటామన్నారు. కళ్యాణ మండప నిర్మాణానికి మేము సైతం అంటూ ముందుకు వచ్చి విరాళాలు అందించిన శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడా మోహనరావు, మారేమండ గ్రామ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర( వెంకట్రావు), సుంకర వాసుదేవరావు, వి ఎల్ డబ్ల్యు ప్రసాద్ రావు (గాంధీ), తాతకుంట్ల ధమాలపాటి సాంబశివరావు తదితర కుటుంబాలకు ఆత్మీయ సన్మాన సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దె ), ఎన్టీ వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) కర్నాటి చక్రవర్తి,మౌని, రాంబాబు, వీరమాచినేని శ్రీనివాసరావు, ముప్వా అమర ప్రసాద్, రాయల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెల్లేరు చర్చిలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు

## క్రిస్మస్ సంబరాలలో పాల్గొన్న టిడిపి నాయకులు



**చేజర్ల డిసెంబర్ 25 (వార్తాప్రభ)** మండలంలోని పెల్లేరు గ్రామ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సల్మా షిరీన్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సిరాజుద్దీన్ మరియు మండల టిడిపి నేతలు రావి లక్ష్మి నర్సారెడ్డి రావి పెంచల్ రెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ప్రార్థనలు చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు.ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం భారీ కేక్ ను కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో పాస్టర్ ఒడిగా రవీంద్రబాబు సంఘ పెద్దలు చిన్నయ్య యెహోషువ పోలు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా సల్మాషిరిన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రిస్మస్ సందర్భంగా యేసు ప్రభువు బోధించిన శాంతిని కలిగి ఉండాలని అందరితో స్నేహం కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు మాట్లాడారు.

# జీహెచ్ఎంసీలో విలీనమైన గ్రామాల్లో 'ఇంటి పేర్ల మార్పిడి' పెద్ద ప్రహసనం : కోల రవీందర్ ముదిరాజ్

- పైలట్ ప్రాజెక్ట్ ద్వారా వారసుల పేర్లకు మార్చాలి
- జీవో 166, 59 కింద హక్కులు కల్పించాలని డిమాండ్.
- స్థానిక ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం సమర్పణ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25, (వార్తాప్రభ) :** వందలాది గ్రామాలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడం వల్ల ఆయా ప్రాంతాల్లోని స్థానిక నివాసితులు తీవ్రమైన పాలనాపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్షేత్రస్థాయి పరిస్థితులను పట్టించుకోకుండా తీసుకునే నిర్ణయాలు సామాన్యులకు శాపంగా మారుతున్నాయని ఆయన విమర్శించారు.

**తాతల పేర్ల మీదే ఆస్తులు.. మారని రికార్డులు** 60, 70 ఏళ్లుగా గ్రామాల్లో నివసిస్తున్న వారు ఇప్పటికీ తమ తాత ముత్తాతల పేర్ల మీదే ఇంటి పన్నులు చెల్లిస్తున్నారని, మున్సిపాలిటీల్లో విలీనమైనా ఈ పేర్లు మారలేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం నివాసముంటున్న వారి కొడుకులు, మనవళ్ల పేర్ల మీదకు ఆస్తిని మార్చుకోవాలంటే, దశాబ్దాల క్రితం చనిపోయిన వారి మరణ ధృవీకరణ పత్రాలు తేవాలని అధికారులు వేధించడం సమంజసం కాదన్నారు.

**ప్రభుత్వానికి ఆయన చేసిన సూచనలు:**

**పైలట్ ప్రాజెక్ట్ :** తహశీల్దార్/ఎమ్మార్వో స్థాయి అధికారులు నేరుగా గ్రామాలకు వెళ్లి, ఇంటింటికీ తిరిగి పంచనామా నిర్వహించాలి.

**ఎన్ఓసీ మంజూరు :** ప్రస్తుతం నివసిస్తున్న వారే వారసులని నిర్ధారించి వారికి ఎన్ఓసీలు ఇవ్వాలి. దీనివల్ల జీహెచ్ఎంసీ అధికారులు సులభంగా పేర్లు మారుస్తారని, తద్వారా ఊర్లు స్మశాన వాటికలుగా మారకుండా బాగుపడతాయని తెలిపారు.

**అక్రమ బస్తీల కంటే దారుణం :** ప్రభుత్వ భూముల్లో వెలసిన అక్రమ బస్తీలకు లభిస్తున్న సౌకర్యాలు, దశాబ్దాల చరిత్ర ఉన్న గ్రామస్తులకు లభించకపోవడం దారుణమన్నారు.

నోటరీ ఇళ్లు - 22A నిషేధిత జాబితా సమస్య

గతంలో మాజీ ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, వెంగళరావు, ఎన్టీ రామారావు హయాంలో హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా వేలాది గృహాలను నిర్మించి ఇచ్చారని రవీందర్ గుర్తుచేశారు. అయితే, నాటి కాలంలో చాలామంది సదాబైనా, నోటరీ ద్వారా ఈ ఇళ్లను కొనుగోలు చేశారని, ప్రస్తుతం ఆ సర్వే నంబర్లను ప్రభుత్వం నిషేధిత జాబితా (22ఎ) లో పెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**ప్రజల ఇబ్బందులు:** ఆస్తుల మీద బ్యాంక్ రుణాలు పొందలేకపోవడం.పిల్లల పెళ్లిళ్ల కోసం ఆస్తులను అమ్ముకోలేకపోవడం. పిల్లల పేరు మీద గిఫ్ట్ డీడ్ లేదా రిజిస్ట్రేషన్ చేయలేకపోవడం. "అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని" అన్న చందంగా గ్రామస్తుల పరిస్థితి తయారైందని ఆయన ఎద్దేవా చేశారు.**తక్షణ డిమాండ్ :**ప్రభుత్వం తక్షణమే స్పందించి నాటి మార్కెట్ విలువల ప్రకారం జీవో 166, 59 కింద నివాసితులకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పించాలని, నిషేధిత జాబితా నుండి ఆ భూములను తొలగించి స్థానిక గ్రామస్తులకు న్యాయం చేయాలని కోల రవీందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# గోపికా గీతం (తిరుప్పావై)



**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురం - 10**

"నోఱ్ఱుచ్చువర్కమ్ పుగుగిన్రవమ్మనాయ్
మాఱ్ఱముమ్ తారారో వాశల్ తిరవాదార్
నాఱ్ఱత్తుళాయ్ ముడి నారాయణన్ నమ్మాల్
పోఱ్ఱప్పఱైత్తరుమ్ పుణ్ణియనాల్ పణ్డొరునాళ్
కూఱ్ఱత్తిన్ వాయ్ వీళన్ద కుమ్బకరుణనుమ్
తోఱ్ఱు మునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో ?
ఆఱ్ఱవనన్దలుడై యా యరుంగలమే
తేఱ్ఱమాయ్ వన్దు తిరవేలో రెమ్బావాయ్."

వివరణ: కుంభకర్ణుని నిద్ర - బద్ధక నివారణ

ఈ పాశురంలో ఆండాళ్ గోదాదేవి ఒక విలక్షణమైన గొల్లభామను నిద్ర లేపుతున్నారు. ఈమె కృష్ణ భక్తిలో తన్మయత్వం చెంది, ఆ ఆనందంలో బాహ్య ప్రపంచాన్ని మరచి నిద్రిస్తోంది. గోపికలు ఆమెను చమత్కారంగా, కొంటెగా ఆటపట్టిస్తూ లేపే ఘట్టం ఇది.

1. స్వర్గ సుఖం అనుభవిస్తున్నావా?:
"ఓ పుణ్యాత్మురాలా! వ్రతాలు ఆచరించి, కృష్ణ సంశ్లేషం అనే స్వర్గ సుఖాన్ని అనుభవిస్తున్నావు కదా! మేము నీ ఇంటి వాకిలి వద్ద నిలబడి పిలుస్తుంటే, కనీసం తలుపు తీయకపోగా, మాటకు మాట కూడా (ఊఁ అని కూడా) అనకుండా మౌనంగా ఉన్నావేమి?"
2. తులసీ మాల ధరించిన నారాయణుడు:
"సుగంధాలు వెదజల్లే పవిత్రమైన తులసీ మాలలను శిరస్సుపై ధరించిన ఆ నారాయణుడు, పరమ పుణ్య స్వరూపుడు. ఆ స్వామిని మనం స్తుతిస్తే చాలు, మన కోరికలన్నింటినీ తీర్చి, మనకు వ్రత సాఫల్యాన్ని (పఱై) ప్రసాదిస్తాడు."
3. కుంభకర్ణుని ఓడించావా?:
"గతంలో మృత్యువు (యముడు) వంటి శ్రీరాముని చేతిలో హతుడైన ఆ కుంభకర్ణుడు, చనిపోయే ముందు నీతో పోటీపడి ఓడిపోయి... తన ఘాడ నిద్రను నీకేమైనా కానుకగా ఇచ్చి వెళ్లాడా? లేకపోతే నీకు ఇంతటి గాఢనిద్ర ఎక్కడిది?"
4. ఓ రత్నదీపమా!:
"అంతులేని బద్ధకం (అనందలు) కలిగిన ఓ శిరోమణీ! ఓ ఆభరణమా (అరుంగలమే)! ఇకనైనా ఆ మత్తు వదిలించుకొని, నిదానంగా, స్పష్టంగా (తేఱ్ఱమాయ్) వచ్చి తలుపు తీయి."

సందేశం - సాత్విక మేల్కొలుపు

ఈ పాశురం భక్తులను ఆధ్యాత్మిక జాడ్యం (బద్ధకం) నుండి మేల్కొలిపే ఒక అద్భుతమైన పిలుపు.

తామస గుణ నివారణ: నిద్ర మరియు బద్ధకం అనేవి తమో గుణానికి సంకేతాలు. భగవంతుని సేవలో అలసత్వం ఉండకూడదని, కుంభకర్ణుని వంటి నిద్రను వదిలివేయాలని ఆండాళ్ హెచ్చరిస్తున్నారు.అహంకార రాహిత్యం: భగవంతుని కృప పొందాలంటే కేవలం వ్యక్తిగత భక్తి సరిపోదు. తోటి భక్తులతో కలిసి (గోష్ఠి), సామూహికంగా ఆ స్వామిని సేవించడంలోనే అసలైన ఆనందం ఉంది.నారాయణ అనుగ్రహం: ఆ పరమాత్మ 'పుణ్యమూర్తి'. మనం చేసే చిన్న స్తుతికే ఆయన సంతోషించి, మనకు కావలసిన పురుషార్థాలను (ధర్మార్థ కామ మోక్షాలను) ప్రసాదిస్తాడు.

**పిలుపు:**"ఓ గోపికలారా! నిద్రలేవండి. ఆ బద్ధకాన్ని విడిచిపెట్టి, మనమందరం కలిసి ఆ కృష్ణ పరమాత్మ సేవలో తరిద్దాం. మన సమష్టి భక్తి ద్వారా ఆ స్వామి అనుగ్రహాన్ని పొందుదాం!"

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

**రచయిత: వై.ఎస్. యాదవ్,**

**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# కనకమేడలకు విజయా డైరీ అభినందనలు



**పెడన డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుప్రీం కోర్టు అదనపు సొలిసిటర్ జనరల్ గా నియమితులైన కనకమెడల రవీంద్రబాబును విజయ డైరీ పాలకవర్గం అభినందించింది. టిడిపి నాయకుడు రాజ్యసభ మాజీ సభ్యుడు అయిన కనకమెడల కృష్ణా జిల్లాకు చెందినవారు కావడం గమనార్హం.జిల్లాలో అనేక పాల సంఘాల భవనాలకు ఆయన రాజ్యసభ సభ్యునిగా నిధులను సమకూర్చారు. ఈ నేపథ్యంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుతో పాటు పాలకవర్గం సభ్యుడుఅర్జా వెంకట నగేష్ ఆయనను స్వయంగా కలుసుకుని అభినందించి సత్కరించారు.

## కీ.శే. కాకాని వెంకట రత్నం కి ఘన నివాళి



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 25(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో కీ.శే. కాకాని వెంకట రత్నం 53వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సమాజ సేవకు మరియు ప్రజా సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు కాకాని వెంకట రత్నం. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు మరియు విలువలు తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయని కొనియాడారు.ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ మంత్రిగా పనిచేసిన కాలంలో, రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కాకాని వెంకట రత్నం గుర్తుండిపోతారని, ముఖ్యంగా రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలను కొనియాడారు.

## ఏసు ప్రభువు చూపిన శాంతి, సహనం, ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్.**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 25 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజవర్గం హఫీజ్ పేట్ డివిజన్ లో గల సాయి నగర్ బెరాక చర్చ్ లో పాస్టర్ రెవ.డి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ పాల్గొని క్రైస్తవ సోదర,సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చిని విద్యుద్దీపాలతో,క్రిస్మస్ అలంకరణలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు.యేసుప్రభువు చూపిన మార్గం శాంతి,సహనం,ప్రేమ మార్గాలలో ప్రతి ఒక్కరూ నడవాలని భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ పర్వదినాన్ని జరుపుకోవాలని యేసుప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడైన యేసుక్రీస్తు దీవెనలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులతో పాటు బెరాక చర్చ్ సంగస్థులు,భక్తులు పెదయేతున్న పాల్గొన్నారు.

## ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**అసెంబ్లీలో చర్చించాలని కోల రవీందర్ ముదిరాజ్ డిమాండ్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25, (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా డ్రైవర్ల కొరత తీవ్రంగా ఉందని, సరైన భద్రత లేకపోవడం వల్ల యువత ఈ వృత్తిలోకి రావడానికి జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన వివరించారు:

**డ్రైవర్ల ప్రధాన డిమాండ్లు** – సామాజిక భద్రత : ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కావున వారికి ప్రభుత్వం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ (భీమా) పిఎఫ్ ఈఎస్ఐ మరియు పెన్షన్ సౌకర్యాలు కల్పించాలి.

**ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు** : రవాణా వాహనాల పన్ను చెల్లింపుల నుండి 2 నుంచి 5 శాతం నిధులను సేకరించి, డ్రైవర్ల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**సామాజిక ఇబ్బందులు** : డ్రైవర్ వృత్తిలో ఉన్న వారికి ఉద్యోగ భద్రత లేకపోవడంతో వివాహ సంబంధాలు కుదరక చాలా మంది బ్రహ్మచారులుగానే మిగిలిపోతున్నారని, ఈ సామాజిక సమస్యను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

**మహిళా సాధికారత :** నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మహిళలకు కేవలం 100 రూపాయలకే డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయాలని, దీనివల్ల రవాణా రంగంలో మహిళా డ్రైవర్ల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోల రవీందర్ ముదిరాజ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఉన్నత విలువలను సమాజానికి బోధించిన మార్గదర్శి ఏసుప్రభు

*-కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి*




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 25 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో గల షాకిన చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజానికి శాంతి,ప్రేమ,క్షమాగుణం, మానవత్వం వంటి ఉన్నత విలువలను బోధించిన మహా మార్గదర్శి యేసు క్రీస్తు అని కొనియాడారు.యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణీయంగా మారాలని, ఆయన దీవెనలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు.క్రిస్మస్ పండుగను పవిత్ర భావనతో,ఐక్యతా భావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ,అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి గచ్చిబౌలి డివిజన్‌లో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.చర్చ్ నిర్మాణాలకు సొంత నిధులతో సహకారం అందించడంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో క్రైస్తవులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రజల మధ్య సోదరభావం, సామాజిక సమరసత మరింత బలపడాలంటే యేసుక్రీస్తు బోధనలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ, గోపనపల్లి పరిసర ప్రాంతాల్లో శాంతి,అభివృద్ధి,సంక్షేమం కొనసాగేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులు,పిల్లలు మహిళలు స్థానిక నేతలు,బస్తీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి ప్రేమికులు క్రైస్తవులు!!

- పేదల పట్ల దయ చూపడం అందరి బాధ్యత
- ప్రజా సంక్షేమం, సహాయం కోసం విహెచ్ఆర్
- ఆత్మ సంతృప్తినిస్తున్న సమాజ సేవ
- వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**శాంతి ప్రేమికులు క్రైస్తవులు అని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నిరుపేద క్రైస్తవ సోదరులకు రైస్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు వీహెచ్ఆర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి. ఈ సందర్భంగా ఆ సంస్థ ఫౌండర్ మాట్లాడుతూ....... క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు చెప్పిన మార్గంలో నడవాలంటే, అందరినీ ప్రేమించడం, శాంతి మార్గాన్ని అనుసరించడం, పేదవారి పట్ల దయ చూపడం అని అన్నారు. ప్రజా సంక్షేమం, సహాయం కోసం విహెచ్ఆర్ ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఆత్మ సంతృప్తినిస్తున్న సమాజ సేవ ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకోవడం తన బాధ్యతగా, పూర్వజన్మ సుకృతంగా, తల్లిదండ్రుల పెంపకంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# దేశాంకితుడు వాజ్‌పేయి!!

- ప్రజాభిమానం చూరగొన్న మహానుభావుడు
- నేటి తరానికి ఆదర్శవంతమైన నేత
- శాశ్వత వారసత్వం తరతరాలకు స్ఫూర్తి
- దేశ అభివృద్ధి కోసం గొప్ప సంస్కరణలు అమలు చేసిన ప్రధాని
- 8వ కాలనీ బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**దేశం కోసం, భారతమాత సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అంటూ అటల్ బిహారీ వాజ్‌పేయిపై ప్రశంసలు గుప్పించారు 8వ కాలనీ బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్. ఈ మేరకు గురువారం 8వ కాలనీలో అటల్ బిహారీ వాజిపేయ్ 101వ జయంతి వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు శశికుమార్ మాట్లాడుతూ......ఈ మహానాయకుడి పుట్టినరోజును డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందని గుర్తుచేశారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకుగాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని అన్నారు. దేశంలో పాస్ పోర్టు రావాలంటే సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితుల నుంచి%% సులభతరంగా ప్రతి ఒక్కరికి పాస్ పోర్టు వచ్చేలా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. నేటి తరానికి ఆయన ఆదర్శవంతమైన మహానుభావుడని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మూకిరి రాజు, కుమార్, శ్రీనివాస్, నాయక్, అనిల్ కుమార్, సురేష్, శేఖర్, శ్యామ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో చిరస్మరణీయమైన వ్యక్తిత్వం,మహానేత వాజ్ పాయ్ ది

**కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గల కార్పొరేటర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజపేయి గారి జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి వ్యక్తి ఒక్కరే అయినా ఆయన వ్యక్తిత్వంలో అనేక విశిష్ట పార్శ్వాలు సమన్వయమయ్యాయి.సాధారణ బడిపంతుల కుటుంబంలో జన్మించి,మూడు సార్లు భారత ప్రధాని పదవిని చేపట్టి దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన అసాధారణ నాయకుడు ఆయన. సిద్ధాంతాలపై అచంచల విశ్వాసం కలిగి ఉన్నప్పటికీ,అవసరమైన చోట లవచికత చూపిన రాజనీతిజ్ఞుడు.శత్రు దేశాలతో సైతం సంభాషణకు ద్వారాలు తెరిచి,శాంతి మార్గాన్నే ఆశ్రయించిన దూరదృష్టి గల నేతగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.దేశ భద్రత విషయంలో రాజీ లేకుండా వ్యవహరించడంతో పాటు,పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా భారతదేశాన్ని స్వాభిమానం కలిగిన శక్తివంతమైన దేశంగా ప్రపంచ పటంలో నిలబెట్టారు.మరోవైపు సువర్ణ చతుర్భుజం వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులతో దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారు.రాజకీయాల్లో విభేదాలు సహజమేనన్న భావనతో, ప్రత్యర్థులను గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడిన నాయకుడు వాజ్‌పేయి.స్వపక్షంలోని అతివాద ధోరణులను సమర్థంగా నియంత్రిస్తూ,సమన్వయ రాజకీయాలకు నిర్వచనం ఇచ్చారు.హృదయాన్ని తాకే కవిత్వం ఆయన కలం నుంచి జాలువారగా,సభలను మంత్రముగ్ధులను చేసే వాక్పటిమ ఆయన స్వరం నుంచి ప్రవహించేది.ఆయన ప్రసంగాలు కేవలం మాటలుగా కాకుండా, భావజాలాన్ని రగిలించే శక్తివంతమైన సందేశాలుగా నిలిచాయి.భారత రాజకీయాల్లో ఇంతటి ఉన్నత స్థాయికి ఎదగడం ఒక్కరోజులో జరగలేదు.దశాబ్దాల పాటు సాగిన నిరంతర పోరాటం,అపారమైన శ్రమ, అచంచల నిబద్ధత,దేశభక్తి ఈ సమస్త గుణాలే అటల్ బిహారీ వాజపేయి ని యుగపురుషుడిగా మలిచాయి. అందుకే ఆయన కేవలం ఒక ప్రధాని మాత్రమే కాదు, భారత రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన భీష్మ పితామహుడుగా యావత్ దేశం గౌరవంతో స్మరిస్తోంది.ఈ కార్యక్రమం గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, విఠల్, మూలగిరి శ్రీనివాస్,శేఖర్,కిషన్ గౌలి,తిరుపతి,రాథోడ్,రాజు,శ్రీను,శ్రీకాంత్ రెడ్డి,నర్సింగ్ రావు,సురేష్,వెంకటేష్,దేవేందర్, యాదయ్య,నర్సింగ్ రావు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులను ఆకర్షించిన ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ.







**శేరిలింగంపల్లి,డిసెంబర్ 25 (వార్తాప్రభ):**శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా నిర్వహిస్తున్న చేనేత ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి.గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం అశోక్ గుర్జాలే శిష్య బృందం వయోలిన్ ప్రదర్శన ముప్పై మంది కళాకారులూ ఒకే సరి వయోలిన్ వాయించడం అత్యద్భుతంగా సాగింది.సందర్శ కులందరు మంత్ర ముగ్ధులు అయ్యారు.యు ఎస్ నుండి విచ్చేసిన దీప్తి శశి గాత్ర కచేరి అలరించింది.కలైమామణి అవార్డీ డాక్టర్ సంగీత కబిలన్ బృందం భరతనాట్య ప్రదర్శన మరియు సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన హర్యానా నుండి విచ్చేసిన నాగేంద్ర శర్మ బృందం ఘుమార్ నృత్యాలు అలరించాయి.

వార్తా ప్రభ
హైదరాబాద్

## న్యాయం జరగాల్సిందే!!

**అభివృద్ధి పేరుతో కూల్చివేతలు ఒప్పుకోం**
**మల్లేష్ కుటుంబం దీక్షకు పూర్తి మద్దతు**
**బిజెపి నేత కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**బాధిత సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాల్సిందే అని బిజెపి నేత కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బాధిత కుటుంబం నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలుపుతూ మీడియాతో మాట్లాడారు సంధ్యారాణి. అభివృద్ధి పేరుతో చేస్తున్న కూల్చివేతలు ఒప్పుకోం అని అన్నారు. బేషరతుగా ప్రభుత్వం బాధిత కుటుంబానికి అదే స్థానంలో తిరిగి షాపు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## క్రిస్మస్ స్ఫూర్తి సమాజంలో శాంతి సద్భావనను ప్రేరేపిస్తుంది.

**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.**



**జవహర్ నగర్ డిసెంబర్ 25: (వార్తా ప్రభ)**క్రిస్మస్ స్ఫూర్తి జవహర్ నగర్ లో శాంతి సామరస్యాన్ని ప్రేరేపిస్తుందని, శాంతి సామరస్యంతోనే ప్రజల మధ్య ఆప్యాయత, కరుణ, దయా గుణాలు అలవడతాయని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్ ఇంట్లో గురువారం జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని క్రిస్టమస్ కేకును కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన జవహర్ నగర్ పౌరులు ముఖ్యంగా క్రైస్తవ సమాజంలోని సోదరీ సోదరమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని శాంతి కరుణకు నిలయంగా క్రిస్మస్ పండుగ నిలుస్తుందని తెలిపారు. క్రీస్తు జీవితం పౌరులందరికీ ఆదర్శమని క్రీస్తు చూపిన సన్మార్గంలో యువత పయనించాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు బోధించిన బోధనలు క్రీస్తు సూచించిన శాంతి మార్గాలను పాటించాలని ప్రపంచ శాంతే మన అభిమతమని శాంతి సమరస్యాలతో మంచి సమాజం వెల్లి విరియాలని ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయాన్ని చేయాలనే గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య, బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, మాజీ కార్పొరేటర్ పల్లపు రవి, సుధాకర్ చారి, బిఆర్ఎస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకే ముగ్గుల పోటీలు

**తాడిబోయిన రామస్వామి యాదవ్.**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 25 (వార్తాప్రభ)**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.దీనిలో భాగంగా గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీ నగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.పోటీలలో విజేతల ఎంపికలో విజయలక్ష్మి మరియు రమ్య జడ్జీలుగా వ్యవహరించారు.ఈ పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు కుమారి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు చీదర్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## ఏపీలో రాజకీయ శక్తులు.. @ 2025 ..!

గతానికి భిన్నంగా ఈ ఏడాది రాష్ట్రంలో రాజకీయ వ్యక్తులు, శక్తులు పెరిగాయి. ఇప్పటివరకు వైసీపీ, టిడిపి జనసేన, బిజెపి అదేవిధంగా కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో కీలక శక్తులుగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది కొత్తగా జై భీమ్ పార్టీ అదేవిధంగా బోడె రామచంద్ర యాదవ్ నేతృత్వంలోని పార్టీలు కూడా ప్రజలకు చేరువ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయి. అలాగే మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ నేతృత్వంలోని సోషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కూడా బలమైన శక్తిగా అవతరించేందుకు సిద్ధమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక వివాదాస్పద ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ కూడా సొంత పార్టీ పెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. మాల సామాజిక వర్గాన్ని ఐక్యం చేయాలన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. ఇదే సమయంలో కాపు, ఎస్సీ వర్గాలు కలవడం ద్వారా అధికారాన్ని దక్కించుకునే అంశంపై ఆయన చేస్తున్న ప్రయోగం కూడా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై తొలుత వివాదాలు వచ్చినప్పటికీ రాజకీయంగా ఈ రెండు శక్తులు బలంగా కలవడం వల్ల వచ్చే ఎన్నికల్లో విజయం దక్కించుకొని సీఎం, డిప్యూటీ సీఎం పదవులు పొందేందుకు అవకాశం ఉంటుందని రాజ్యాధికారం దక్కించుకునేందుకు ఛాన్స్ దక్కుతుందని కూడా సునీల్ కుమార్ చెప్పిన వ్యాఖ్యలు ఆయా వర్గాల్లో చర్చకు దారి తీశాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రభావం చూపించకపోయినా షర్మిల ఇమేజ్ కొంతమేరకు రాజకీయ వర్గాల్లో కనిపించింది. తొలి దశలో వైసిపి అధినేత, తన సోదరుడు జగన్ పై షర్మిల విమర్శలు గుప్పించినప్పటికీ రానురాను ప్రభుత్వ విధానాలు, ప్రజల సమస్యలపై షర్మిల గళం విప్పడం ప్రారంభించారు. అయితే చిత్రంగా పార్టీలో మాత్రం అసంతృప్తి, అసమ్మతి కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మహిళ నాయకుల నుంచి సీనియర్ల వరకు కూడా షర్మిల నాయకత్వాన్ని విభేదిస్తూ వస్తున్నారు. %యాశ్రీంశీ =ముఃు% - చివరి నిమిషంలో చాన్స్ కోల్పోయిన కొమ్మాలపాటి.. పల్నాడు టీడీపీలో ఇంట్రస్టింగ్ ఈ పరిణామం ఇలా ఉంటే చిన్నాచితకా పార్టీలు పుంజుకునే దిశగా అడుగులు వేస్తుండటం, ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు పెట్టిన పార్టీలు ప్రజల మధ్యకు వెళ్లే కార్యక్రమాలను చేపట్టడం వంటివి ఏడాది స్పష్టంగా కనిపించింది. అయితే ఎన్నికలు నిర్వహించడానికి మరో మూడేళ్ల సమయం ఉన్న నేపథ్యంలో ఇప్పటికిప్పుడు ఈ పార్టీలు పుంజుకున్నప్పటికీ ఇబ్బంది లేదు అన్న వాదన ఉంది. కానీ, ఎస్సీ సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకుంటే ఆయా వర్గాల ఓట్లను చీల్చే దిశగా అయితే అడుగులు పడుతున్నాయి అన్నది విశ్లేషకులు చెబుతున్న మాట.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు.



**మచిలీపట్నం డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి 101వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వ హించారు. మచిలీ పట్నం స్థానిక హౌసింగ్ బోర్డ్ రింగ్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిలకలపూడి పాండురంగ హై స్కూల్ సెంటర్‌లోని బీజేపీ స్తూపం వద్ద వాజ్‌పేయి జన్మదినోత్సవాన్ని బిజెపి నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలదండలు వేసి, దేశానికి ఆయన చేసిన అపూర్వ సేవలను స్మరించుకున్నారు. నేషనల్ హైవే గ్రామీణ సడక్ యోజన పేద ప్రజలు ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలు దేశ సంరక్షణకు అను ఆయుధాలు సమకూర్చటంలో వారు ప్రత్యేక దృష్టి ప్రపంచ లో భారతదేశాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన మహనీయుడు వాజ్పేయి అని వర్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు, కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ, తోట రంగనాథ్, చలమల శెట్టి రామకృష్ణ, పుప్పాల రాము, మండల అధ్యక్షులు పుప్పాల హరి , నాగలింగం, అయోధ్య రామయ్య ,సూరిశెట్టి ,హరికృష్ణ, వేములపల్లి వెంకటరమణ, పద్మజా, అభినందన, సలాది రామకృష్ణ, సైకం భాస్కరరావు, బొమ్మిడి ,నారాయణస్వామి, నారగనేని పులి ,యక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## కోపాన్ని నియంత్రించు!!



చెరుపు చేయు కోపము
పాడగును ఆరోగ్యము
అదుపు చేస్తే మేలు
దొరుకుతుంది శాంతము
కోపంతో నష్టము
బంధాలకు విఘాతము
ఆదిలో త్రుంచితే
క్షేమమే అపారము
అన్నీ వ్యాధులకది
అవుతుంది కారణము
కల్లోలమగును మది
జాగ్రత్త అవసరము
చేయాలి నియంత్రణ
అది బ్రతుకులో రక్షణ
అధికమైన కోపము
అనర్థాలకు మూలము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో క్రిస్మస్ పండుగను క్రిస్టియన్లు హిందువులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు చర్చిలలో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఆ సమయంలో వందలాదిమంది క్రిస్టియన్, హిందువులు పాల్గొని దేవునికి స్తోత్రం చెప్పారు. సకల మానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పాస్టర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత అనేకమంది కుటుంబాలతో చర్చిల వద్దకు చేరుకొని దైవ ప్రార్థనలో గడిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మంత్రి కొల్లు రవీంద్ర నగరంలోని పలు చర్చిలలో పాల్గొని దైవ ప్రార్థనలో పాల్గొన్నారు. చర్చిలలోని పలువురు పాస్టర్లు, ముఖ్యులు సమక్షంలో కేక్ కట్ చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర తోపాటు తెలుగుదేశం పార్టీకి,జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. అలానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పలు చర్చిలలో పాల్గొని ప్రార్థన చేశారు. దైవ ఆశీర్వాదం తీసుకున్నారు.

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పలువురు క్రిస్టియన్లు తమ బంధువులు స్నేహితులును తమ ఇళ్లకు ఆహ్వానించి పసందైన విందును ఏర్పాటు చేశారు. కానుకలు ఇచ్చారు. ఈ సందర్భంగా బుధవారం అర్ధరాత్రి నుండి పలువురు యువకులు, మహిళలు వాహనాల్లో నగరమంతా తిరుగుతూ క్రీస్తు పాటలు పాడి తమ పిల్లలకు కానుకలు ఇచ్చి సంతోషపరిచారు.

# ఏసుప్రభు అందరి దేవుడు

- కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు
- ముఖ్యఅతులుగా పాల్గొన్న అక్కల రామ్మోహన్రావు (గాంధి), సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా చర్చిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ మొగులూరీ ఎలీషా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుప్రభు అందరి దేవుడని, ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండగ క్రిస్టమస్ అని తెలిపారు. సర్వజనుల పాపాలను హరించి, సన్మార్గంలో పైయనించే విధంగా ఏసుప్రభు బోధనలు చేశారని, ఆయన కారణజన్ముడని కొనియాడారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బాలలు ప్రదర్శించిన ఏసు పుట్టుక నాటకం విశేషంగా కట్టుకుంది. అతిథులు గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ ఎలిషాను సన్మానించారు. అతిథులను సన్మానించి మెమటోలు అందజేశారు గ్రేస్ మినిస్ట్రీస్ చర్చ్ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో




బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, జనసేన కొండపల్లి మున్సిపాలి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్, కేతనకొండ టిడిపి నాయకులు కొమ్మూరు గోపాల్ రావు,పత్రీ చలపాతీ, హైదర్,జనసేన నాయకులు వెంకట స్వామి అబ్రహం, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు - ఏం.ఎల్. ఆ.యార్లగడ్డ



**గన్నవరం : డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్లవల్లి పారిశ్రామిక వాడలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు. మల్లవల్లి నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీసెస్ సొసైటీ కమిటీ(ఐలా)ని ఇటీవల నూతనంగా ఏర్పాటు చేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు బుధవారం రాత్రి విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డను మర్యాదపూర్వకంగా కలిసి పారిశ్రామికవాడ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పారిశ్రామిక వాడలో విద్యుత్ అంతరాయాలను నివారించాలని, కొత్తగా పరిశ్రమల నిర్మాణానికి అనువుగా భూములు మెరక చేసేందుకు మట్టి లభ్యం కావడం లేదని, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. పారిశ్రామికవేత్తలు ప్రస్తావించిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరా అంతరాయాలు నివారించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ కేంద్రం మంజూరు అయిందని సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇతర సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గొట్టుముక్కల రవికుమార్, ఉపాధ్యక్షులు వంటిపల్లి వెంకట కిరణ్, కార్యదర్శి తాడపనేని మురళీధర్, కార్యదర్శి సంబంగి ఫణీంద్ర, కోశాధికారి వెచ్చ వంశీకృష్ణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

- గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పై విజ్ఞప్తి
- ఎంపీ కేశినేని శివనాథ్ ప్రతిపాదన పై సానుకూలంగా స్పందించిన సీఎం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 25 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ సుస్థిర, ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చేయటం అత్యవసరమని సీఎం చంద్రబాబు కు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో వీరివురు సీఎం చంద్రబాబు ను కలిసి ప్రతిపాదనలు అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. నగర పరిసరాల్లోని 75 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటు జరిగితే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని మరియు సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయటానికి అవకాశం వుంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా%-%కృష్ణా జిల్లా మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటో కాల్ ఇబ్బందులకు ఒక పరిష్కారం లభిస్తుందన్నారు. విజయవాడ నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన ప్రతిపాదన పై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

# ఏసుప్రభు బోధనలు, ఆశయాలు ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 25 (పిర్తిప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ లోని పలు చర్చి పాస్టర్ల ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఉద్దేశించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్పొరేటర్ ముందుగా క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏసు ప్రభువు భౌతికంగా మన మధ్య లేకపోయినా సమాజానికి సంబంధించి ఆయన బోధనలు, ఆశయాలు మనందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని. తోటివారిని ప్రేమించడం మనకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయడం అవసరమైన చోట్ల త్యాగాలకు సిద్ధం కావడం ఇలా బైబిల్ లో అంశాలన్నీ మన కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయని తెలిపారు. మనిషి ప్రతి మాటలో మానవత్వం, ప్రేమ ఉండాలని ప్రతి పనిలో సాయం చేసే గుణం ఉండాలని అన్నారు. మనందరం సమాజంలో అన్ని మతాలను గౌరవిస్తూ అన్ని మతాల మధ్య సమతుల్యత పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక మంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేనియల్,పాస్టర్ అంస్ట్రాంగ్, పాస్టర్ జ్యోతి ప్రకాష్,పాస్టర్ పాల్,పాస్టర్ శ్రీనివాస్,పాస్టర్ మోషే,పాస్టర్ ప్రభుదాసు,పాస్టర్ మోహన్,శేరిలింగంపల్లి డెవలప్మెంట్ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,వార్డు మెంబెర్ శ్రీకళ, మహిళలు భాగ్యలక్ష్మి, జయ, కుమారి,లక్ష్మి,కళ్యాణి,రమేష్, సుధాకర్,సందీప్,ప్రవీణ్,వినయ్ ఆయా స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ జనసేన కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

### *శుభాకాంక్షలు చెప్పిన జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పార్టీ నాయకులు..*



**గుడివాడ డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడివాడ పట్టణం సత్యనారాయణపురం లోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా దైవ సేవకులు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ క్రిస్మస్ కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. ఈ సందర్భంగా విశ్వాసులకు శ్రీకాంత్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రీస్తు దేవుడు చూపిన మార్గాలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరిపై దేవ దేవుని కరుణాకటాక్షాలు ఉండాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, రూరల్ మండల అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర, దొండపాడు జనసేన నాయకులు కాకి బాబ్జీ, గుండు వెంకట్రావు, సుంకర వెంకట్, పడాల పూర్ణ, వై శ్రీనివాస రావు, రాజా, సీతారాం, తోట ఏసు, లోయ రాజా, షరీఫ్, గుడివాడ విశ్వేశ్వర రావు మరియు వీరమహిళలు కళ్యాణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి శతజయంతి వేడుకలు



**గుడివాడ :డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత మాజీ ప్రధాని భారతరత్న కీర్తిశేషులు అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను భారతీయ జనతా పార్టీ గుడివాడ పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి తరువాత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శలంకాయల లీలాకుమారి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆలమూరు మురళి, పట్టణ మాజీ అధ్యక్షులు, గుడివాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు యర్రపోతు అర్జున్, మాకాని జనార్ధన్, తిరుపాల్ గుప్తా, గానుగుల రాజా, శీలంకయలం మురళీకృష్ణ, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్, బోనం గోపిక, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవరపల్లి చిన్న, సుభాని, కొత్త చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మొహమ్మద్ అఫ్సర్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ జైనుల్ అబేద్దీన్ అలియాస్ అఫ్సర్ ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియా మకమయ్యారు. అఫర్స్ మొదటి నుండి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ... పార్టీ కోసం నిబద్ధతగా పనిచేశారు. గ్రామ మండలం మరియు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడి హోదాలో పార్టీలోని మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారు. 2024 ఎన్నికలలో పార్టీ విజయానికి తన వంతు కృషిచేసి అందరి మనలను పొందారు.

## పార్టీలో మహిళలకు పెద్దపీట

### జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలుగా ధరణికోట విజయలక్ష్మి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలుగా కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్ మరియు న్యాయవాది ధరణికోట విజయలక్ష్మి నియామకమయ్యారు. ధరణికోట విజయలక్ష్మి కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో 16 వార్డుల పోటీచేసి విజయం సాధించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు కీలక పదవులు దకడంతో మరింత బాధ్యత పెరిగిందని... తనకు పదవి తగ్గడానికి కారణమైన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎంపీ కేసీనేని శివనాథ్, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. విజయలక్ష్మి స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# సినీ నటుడు రాజ్ కమార్ ఆధ్వర్యంలో బి.బి.ఏ.లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు.



**విజయవాడలీగల్, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్రిస్టమస్ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ లో క్రిస్టమస్ వేడుకలను గురు వారం ఘనంగా జరిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సినీ నటుడు రాజకుమార్ విచ్చేసి బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సినీ జీవితంలో తన మొదటి సినిమా అయిన "అమ్మ రాజీనామా" అనే సినిమా ఈ విజయవాడలోనే షూటింగ్ జరిగిందని, 27 సినిమాలలో హీరోగాను మొత్తం 74 సినిమాలలో నటించానని మరియు టీవీ మెగా సీరియల్స్ లో నటించానని, అనుకోకుండా విజయవాడ వచ్చి ప్రతిష్టాత్మకమైన బెజవాడ బార్ న్యాయవాదుల సమక్షంలో క్రిస్టమస్ పండగ జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. బెజవాడ బార్ నుండి మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ మరియు ప్రస్తుత సులసిటర్ జనరల్ కనకమేడుల రవీంద్ర మరియు బెజవాడ బార్ లో సినీ నటులు కూడా ఎంతోమంది గొప్పవారు ఉన్న ఈ బార్ అసోసియేషన్ లో నందు క్రిస్టమస్ పండగ జరుపుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. తన ద్వితీయ కుమారుడు వేల్పుల ఆదిత్య సుప్రీంకోర్టులో న్యాయవాదిగా చేస్తున్నారని సభ్యులందరూ బెజవాడ బార్ సభ్యులందరూ తనను, తన కొడుకును ఆశీర్వదించాలని అదేవిధంగా బెజవాడ బార్ సభ్యులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర ప్రతినిధి ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సినీ రంగంలో ప్రముఖ హీరోగా ఉంటూ కూడా తన కుమారుడని న్యాయవాద వృత్తిలోకి తీసుకొని వచ్చి తన కొడుకు ద్వారా చట్టాన్ని కాపాడే బాధ్యత స్వీకరించిన సినీ హీరో రాజ్ కుమార్ కి అభినందనలు తెలియజేసినారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అధ్యక్షులు ఎ కె బాష మాట్లాడుతూ మానవాళి కష్టాలను తీర్చడం కోసం క్రీస్తు మానవ రూపంలో బాల యేసుగా జన్మించిన క్రిస్టమస్ పండుగ రోజు సినీ నటుడు రాజ్ కుమార్ విజయవాడ న్యాయవాదుల వద్దకు వచ్చి క్రిస్టమస్ కేకు కట్ చేసి పండుగను జరుపుకోవడం అంతా ప్రభువు ఆశీస్సుల వల్లనే ఇంత ఘనంగా క్రిస్మస్ జరుపుకున్నామని అదేవిధంగా క్రిస్టియన్ న్యాయవాదులందరూ ఏసుప్రభు ప్రబోధించినట్లు ప్రేమ కరుణ దయ మానవత్వంతో అందరినీ కలుపుకొని బెజవాడ బార్ కి వన్నె తెచ్చి జీసస్ మార్గంలో నడవాలని కోరినారు ఈ సందర్భంగా అనంతపురం న్యాయవాది మరియు మాజీ ఉపాధ్యక్షులు అయినా ఆదిగారు, నందిగామ బార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఆజాద్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎన్ బాల, జనరల్ సెక్రెటరీ కె.వి.రంగారావు , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ శ్రీమతి రాజ్యలక్ష్మి పెండెం ప్రముఖ న్యాయవాది షేక్ అనీఫ్, జాన్ విక్టర్ మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## పెడన మార్కెట్ యార్డ్ లో అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి



**పెడన డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన మార్కెట్ యార్డ్‌లో భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి కార్యక్రమం మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భీముని అనంత లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అట్లూరి శ్రీను మట్టా శివ పావని భీమయ్య ఎం.డి. ఖలీల్ బాషా లక్ష్మీ అంజలి పాల్గొని వాజ్‌పేయి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వక్తలు మాట్లాడుతూ, అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి అంకితమైన నాయకుడిగా, రాజకీయాల్లో విలువలు, నైతికత, దేశభక్తిని నిలబెట్టిన మహానేతగా కొనియాడారు. రైతులు, గ్రామీణాభివృద్ధి, దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మార్కెట్ యార్డ్ కార్యాలయ సిబ్బంది, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరగా వాజ్‌పేయి ఆశయాలను యువత, ప్రజాప్రతినిధులు ఆచరణలో పెట్టాలని వక్తలు పిలుపునిచ్చారు.

## విజయవాడ పశ్చిమలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు
- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక 41వ డివిజన్ హరిజనవాడ లోని పలు చర్చ్ లలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసారు, క్రిస్మస్ సందేశాన్ని వివరించి, కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక 41వ డివిజన్ హరిజనవాడ లోని మంచి కాపరి మినిస్ట్రీస్ నందు గురువారం నాడు నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం వైసిపి రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు జోసఫ్ శివమణి ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసారు స్థానిక 41వ డివిజన్ హరిజనవాడ లోని క్రీస్తు సువార్త ప్రార్ధన మందిరం నందు గురువారం నాడు నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం వైసిపి రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు జోసఫ్ శివమణి ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏసు ప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండు జరుపుకుంటారని ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఏసు ప్రభువు కృప కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని ప్రజలందరికి మేలు జరగాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో వర్ధిలాలని కోరుకున్నారు. ఏసు ప్రభువు అశీసులు దీవెనలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి వారి కుటుంబానికి వారి పరివారానికి మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏసు క్రీస్తు ప్రతిమ ఊరేగింపు



**నూజివీడు:డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సువార్త క్రైస్తవ సంఘం వారి ఆధ్వర్యంలో తొమ్మిదవ సంవత్సరము క్రీస్తు భగవంతుని జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నూజివీడు పట్టణంలోని కృష్ణ విలాస్ కళ్యాణ మండపంలో జరిగాయి. 24వ తేదీ రాత్రి ఏసు క్రీస్తు ప్రతిమ ను వేదిక పైన కొలువు దీర్చినారు. నూజివీడులోని టౌన్ ప్యారిస్ ఫాదర్ జయరాజు, డాన్ బాస్కో, పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మతాలకతీతంగా ముస్లింలు క్రైస్తవులు హిందువులు కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి, మార్కెట్ యార్డ్ ఎక్స్ చైర్మన్ కాపా శ్రీనివాసరావు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి ఇటువంటి మతాలకు అతీతమైన జ్ఞానాన్ని అందరూ పాటించాలని కోరారు. అలాగే సువార్త క్రైస్తవ సంఘం ప్రెసిడెంట్ యాధర్ గారు క్రీస్తు జన్మదిన వేడుకలు లో పాల్గొని లోక రక్షకుడైన క్రీస్తు ప్రభువు భగవంతునిగా భూమ్మీదికి వచ్చి సర్వ మానవాళికి జ్ఞానాన్ని పంచి ఇచ్చారని అటువంటి ప్రభువు మాటలు అందరిలో వ్యాపించాలి ప్రభువు నిజమైన దేవునిగా తెలియాలి పరలోక తండ్రి ప్రభువుగా కనిపించి పోయెను పరలోక తండ్రి ఆదరణ కర్తగా కనిపించ పోతున్నాడు అని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ రోజు మధ్యాహ్నం 2 గంటల కు కృష్ణ విలాస్ కళా వేదిక నుండి ఏసు క్రీస్తు ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం నూజివీడు పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది... వేల మంది భక్తులు పాల్గొని తరించారు. ఈ కార్యక్రమంలో సువార్త క్రైస్తవ సంఘము ప్రెసిడెంట్ యాధర్ గారు మరియు సభ్యులు శాంతరాజు అరుణ్ కుమార్ , రాష్ట్రంలోని నలుమూలల నుండి సువార్త క్రైస్తవ సంఘ సభ్యులు మరియు భక్తులు తరలివచ్చి క్రీస్తు ప్రభువు ప్రతిమను నూజివీడు పుర వీధులలో అంగరంగ వైభవంగా ఊరు ఎరిగింపు చేశారు మరియు మతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి జ్ఞాన గ్రంథములు చదివితే మతసామరస్యం విలసిల్లుతుంది అని తెలియజేశారు.

## టీడీపీ ఆధ్వర్యంలో చర్చిలకు కేకులు పంపిణి



**జి.కొండూరు:డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పర్వదినాన్ని పునస్కరించుకొని జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని అన్ని చర్చి లకు 24వ తేదీ బుధవారం రాత్రి కేకులు పంపిణి చేశారు.గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడు తూ ఈ క్రిస్మస్ క్రైస్తవుల జీవితాలలో సంతోషం నింపాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లి విరియాలని ప్రభువైన యేసుక్రీస్తు ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని, దేవుని కృప ఆయన కుటుంబ సభ్యుల మీద ఉండాలని , ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి బడుగు రమేష్ (బుజ్జి బాబు),మీసేవ నిర్వాహ కులు పజ్జూరు శ్రీనివాసరావు, పటా పంచుల నరసింహారావు , కందుల విశ్వ కుమార్, బేతపూడి ఏసు, పజ్జూరు శివాజీ, పజ్జూరు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 25(వార్తాప్రభ)**మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో గురువారం అప్పనవీడు కు చెందిన బి.ముత్తయ్య కుమార్తె మరియమ్మ చిన్న అవుటపల్లి సిద్ధార్థ కాలేజీలో బిఎస్సి నర్సింగ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థికి ఫీజు నిమిత్తం మానవతా హనుమాన్ జంక్షన్ 7,000, రూపాయలు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ 10,000 వేల రూపాయలు మొత్తం 17,000, వేల రూపాయలు విద్యార్థినికి అందించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు,స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, కేతినీడి జైనెంద్ర కుమార్, బాణాల నరసింహారావు, పాబోలు గణేష్ బాబు, జె వి వి సత్యన్నారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ,కొట్నాని రామచంద్రరావు,వడ్డి రాజేశ్వరరావు,చేక్కా సుబ్బారావు,సుబ్బారావు మాస్టర్,సుబ్బాచారి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో రైస్ ప్యాకెట్లు పంపిణీ



**విస్సన్నపేట డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో బి జె ఆర్ నగర్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు క్రిస్మస్ సందర్భంగా రైస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దల మల్లయ్య, మాజీ శాఖా సంఘ అధ్యక్షులు మేకల రవి, గొర్రె లాజర్, తుడుం ఎలీషా, ఆర్ఎంపీ దాసు కృష్ణ చైతన్య, ఎల్ ప్రదీప్,ఎం దేవదాస్,ఎం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో గందరగోళం.. అశాంతి

**ఢాకా** బంగ్లాదేశ్‌లో ఉస్మాన్ హాది హత్యతో సంబంధం ఉన్న నిందితుడి నుండి పోలీసులు విదేశీ తయారీ పిస్టల్, లైవ్ మందుగుండు సామగ్రి, గన్‌పౌడర్, క్రాకర్లు అనేక ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేశారు. సంబంధీకుడిని బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. అరెస్టు చేసిన వ్యక్తిని అదబర్ థానా జుబో లీగ్ కార్యకర్త హిమోన్ రెహమాన్ శిక్దార్‌గా గుర్తించారు. స్థానిక మీడియా నివేదికల ప్రకారం, ఇంటెలిజెన్స్ అండ్ అనాలిసిస్ డివిజన్ (ఏఐడీ) నుండి వచ్చిన సమాచారం మేరకు అదాబర్ ప్రాంతంలోని ఒక హోటల్ నుండి బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు (స్థానిక సమయం) శిక్దార్‌ను అరెస్టు చేశారు. శిక్దార్ అతని సహచరులు విధ్వంసక కార్యకలాపాలకు ప్రణాళిక వేస్తున్నారని మిగతా వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.బంగ్లాదేశ్‌లో ఉస్మాన్ హాడి హత్య అశాంతి ఈ నెల ప్రారంభంలో ఫిబ్రవరి 12న జరిగిన పార్లమెంటరీ ఎన్నికల కోసం ఢాకాలో ప్రచారం చేస్తున్నప్పుడు 32 ఏళ్ల కార్యకర్త తలపై కాల్పులు జరిగాయి. ఆయనను సింగపూర్‌కు తరలించారు, అక్కడ ఆయన డిసెంబర్ 18న గాయాలతో మరణించారు. ఇంకిలాబ్ మోంచో వ్యవస్థాపకుడు ప్రధాన ప్రతినిధి హాది మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా ప్రభుత్వాన్ని తొలగించడంలో ఆమెకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలలో కీలక పాత్ర పోషించారు. హాది హత్య బంగ్లాదేశ్ అంతటా భారీ నిరసనలకు దారితీసింది, మైమెన్సింగ్ నగరంలో మైనారిటీ హిందూ మతానికి చెందిన దీపు చంద్ర దాస్‌ను కూడా కొట్టి చంపారు. ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హాదిని రక్షించడంలో విఫలమైందని అతని హంతకులు భారతదేశానికి పారిపోయారని, వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ హాది మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. అయితే, బంగ్లాదేశ్ పోలీసులు హంతకుల గురించి 'నిర్దిష్ట సమాచారం' లేదని చెప్పారు. హాది హత్యపై సమగ్ర దర్యాప్తు కోరుతున్న భారత్ ఈ అశాంతి నడుమ, హదీ మరణం బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక భావాలను రేకెత్తించినందున, హదీ హత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలని భారతదేశం కోరింది. హదీ హత్య తర్వాత బంగ్లాదేశ్‌లోని తీవ్రవాదులు సృష్టిస్తున్న తప్పుడు కథనాలను భారతదేశం పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సంఘటనలకు సంబంధించి తాత్కాలిక ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించకపోవడం లేదా భారతదేశంతో అర్థవంతమైన ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరమని ఆ ప్రకటన పేర్కొంది.

### పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వాగు సెంటర్ ఆంజనేయ స్వామి సన్నిధిలో......

## ఈనెల 27వ తేదీన అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో మండల దీక్ష పూజా



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఆంజనేయ వాగు సెంటర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27వ తేదీన అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో మండల దీక్ష పూజా కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ అర్చకులు డాక్టర్ విన్నకోట శ్రీనివాసరావు శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్పస్వామి దీక్షలు మొదలుకొని అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించ నున్నామని ఆయన అన్నారు, ఈనెల 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు మండల పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఆయన తెలిపారు, కావున అయ్యప్పలు శివ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి మండల పూజానంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరుచున్నామని ఆయన తన ప్రకటన లో పేర్కొన్నారు.

## వాడ వాడలలో క్రిస్మస్ వేడుకలు



**కృత్తివెన్ను డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను ఇమ్మాన్యుయేల్స్ చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి, గురువారం మధ్యాహ్నం కృత్తివెన్ను మెయిన్ చర్చ్, పల్లెపాలెం, పీతలావ బ్రాంచ్ చర్చ్ ల యందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా చర్చ్ ల వద్ద విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. చిన్నారుల నృత్యాలు, బాణాసంచా కాల్పులతో యువత సందడి చేసింది. కేక్ లు కట్ చేసి, స్వీట్ పంచి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ట్ బి.వి డేనియల్ రాజు కుటుంబం తరుపున 100 మందికి పైగ వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రేమ విందు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## కుంటముక్కల చర్చి లకు క్రిస్మస్ కేకులు అందజేసిన లంక నాగేశ్వరరావు



**జి.కొండూరు డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):**క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కొని మండలంలోని కుంటముక్కల గ్రామంలో 19 చర్చి లకు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు కేకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు క్రైస్తవు లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ క్రిస్మస్ క్రైస్తవుల జీవితాలలో సంతోషం నింపాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లి విరియాలని యేసుక్రీస్తు ఆశీస్సులతో అందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకగా మైక్ సెట్ అందించిన వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని ములగలపాటి వారి గూడెం దళితవాడ చర్చికి 30000 రూపాయలు విలువ కలిగిన మైక్ సెట్ ను తిరువూరు నియోజకవర్గ సీనియర్ యువ నాయకులు వల్లభనేని గిరిబాబు బహుకరించారు. అనంతరం క్రైస్తవ సోదరులకు ఘన సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలగర గ్రామ నాయకులు వల్లభనేని వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ భాస్కరరావు, కాంకూరి చెన్నారావు,తుమ్మలపల్లి చెన్నారావు, ములగలపాటి మాధవరావు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# నాలుగవ రోజుకి చేరిన ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంపులు

**నూజివీడు: డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, నూజివీడు క్యాంపస్‌కు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా నాలుగో రోజు 2,4,8 మరియు 9 యూనిట్లు తమ తమ దత్తత గ్రామాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాయి.గురువారం ఉదయం ఎన్ .ఎస్.ఎస్.యూనిట్%-%2 ఆధ్వర్యంలో సుంకొల్లులోని రోడ్డు పక్క ప్రాంతాల్లో మెగా క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. తదుపరి పరిపాలనాధికారి డా. బి. లక్ష్మణ రావు చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలను నాటించే కార్యక్రమం నిర్వహించబడగా, ఈ కార్యక్రమంలో ఇందులో ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డా. పి.వి. లక్ష్మణ రావు, తెలుగు విభాగ అధ్యాపకులు డా. జె. సీతాపతి, భౌతికశాస్త్ర విభాగ అధ్యాపకులు డా. పి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మధ్యాహ్నం భోజనానంతరం ఇంటింటికి వెళ్లి ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించి, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు శీతాకాలంలో వచ్చే వ్యాధులు మరియు నివారణ చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్%-%4 ఆధ్వర్యంలో గొడుగువారిగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో పరిపాలనాధికారి డా. బి.



లక్ష్మణ రావు చేతుల మీదుగా మొక్కలను నాటించే కార్యక్రమం నిర్వహించబడగా, ఈ కార్యక్రమంలో ఇందులో ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డా. పి.వి. లక్ష్మణ రావు పాల్గొన్నారు. అలానే మిగతా రోజంతా పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, తరగతి గదులు మరియు మైదానాన్ని శుభ్రం చేశారు. గోడలపై ఉన్న పాత సున్నాన్ని తొలగించి కొత్తగా రంగులు వేసి పాఠశాలకి ఆకర్షణీయమైన రూపు తీసుకువచ్చారు. అనంతరం తరగతి గదుల్లోని బెంచీలు, డెస్కులను శుభ్రపరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్%-%8 ఆధ్వర్యంలో యానాది కాలనీలో ఈ రోజు ఉదయం యాంటీ-డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఇంటింటి ప్రచారం ద్వారా డ్రగ్స్, మద్యపానం, ధూమపానం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం యాంటీ-డ్రగ్ అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలను మత్తు పదార్థాల నివారణ వైపు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాలను యూనిట్%-%8 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జి. భాను వినోలియా సమర్థవంతంగా నడిపించారు. యూనిట్%-%9 ఆధ్వర్యంలో యనమదల గ్రామంలో ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధులలో నినాదాలు చేస్తూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించారు. ఈ ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా. పి.వి. లక్ష్మణ రావు, ఏ.ఓ.డా. బి. లక్ష్మణ రావు పాల్గొని వాలంటీర్లను అభినందించారు. ఈ విధంగా నాలుగో రోజు ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శిబిర కార్యక్రమాలు విద్య, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక అవగాహన లక్ష్యంగా అత్యంత విజయవంతంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమాలను నూజివీడు ఐ.ఐ.ఐ.టి.డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్, ఏ.ఓ.లక్ష్మణ రావు, డీన్ చిరంజీవి, పి.అర్.ఓ. సుబ్బారావు అభినందించారు.

# మెరిట్ విద్యార్థులకు లాప్టాప్ లు పంపిణీ



**విస్సన్నపేట డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కమ్మ సేవా సమితి నందు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు తొండపు దశరథ జనార్ధన్ చేతుల మీదుగా ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు సహాయ సహకారాలతో మెరిట్ విద్యార్థులకు లాప్టాప్ పంపిణీ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని సేవే లక్ష్యంగా తాను సంపాదించిన సొమ్ములో అధిక భాగాన్ని వితరణ అందిస్తున్న గిరిబాబు ఆశయం గొప్పదని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని గిరిబాబు ఆశయాల అడుగుజాడలలో నడవాలి అన్నారు.

# ఘనంగా కాకాని వెంకటరత్నం వర్ధంతి



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 25( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం 53వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత సినిమా సెంటర్లో, కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కాకాని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో కాకాని కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎనలేని సేవలందించారని చెప్పారు. జై ఆంధ్ర ఉద్యమంలో విజయవాడలో పోలీసులు జరిపిన కాల్పుల్లో విద్యార్థులు మృతి చెందడంతో అదేరోజు తీవ్ర ఆవేదనతో కాకాని వెంకటరత్నం గుండెపోటుతో మృతి చెందారని తెలిపారు. జై ఆంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాకాని మృతి చెంది 53 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ ఆయన పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో పెను గంచిప్రోలు పట్టణ ప్రముఖులు మాజీ ఎంపిపి. మరియు డిసి చైర్మన్.వెగినేటి గోపాల కృష్ణమూర్తి, తిరుపతమ్మ అమ్మ వారి మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరావు, కాకాని కోటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ, పట్టణ ప్రముఖులుఆలయ మాజీ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ,వైసిపి నేత ఊట్ల నాగేశ్వరరావు, కొల్లా రఘురామయ్య, వెంకటేశ్వరరావు, కాకాని హరి, మాజీ జెడ్ పిటి గజ్జి కృష్ణమూర్తి కాకాని వెంకటేశ్వర రావు. కాకాని రవి తదితరులు పాల్గొన్నారు..

# అగ్ని ప్రమాద బాధితులకు వీర్నాల ఫౌండేషన్ ఆర్థిక సాయం....



**కృత్తివెన్ను డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 22న బంటుమిల్లి గ్రామంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ ఘటనలో కోటేశ్వరరావు కుటుంబం సర్వం కోల్పోయినా సంగతి విధితమే దినసరి కూలీలైన వారికి ఇది తీరని నష్టం.ఈ విషయం తెలిసిన వెంటనే వీర్నాల ఫౌండేషన్ స్పందించి, తమ వంతు సాయం అందించడానికి ముందుకు వచ్చింది. గురువారం నాడు వీర్నాల ఫౌండేషన్ వారు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది.ఈ సాయం వారికి ధైర్యం, భరోసా ని ఇవ్వడమే మా లక్ష్యం గా తెలిపారు.ఇలాంటి కష్టకాలంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వీర్నాల ఫౌండేషన్ వారు కోరుతున్నారు.

# సేవ, సంక్షేమ లక్ష్యంతో యాదవ సంఘం ఏర్పాటు



**పిఠాపురం, డిసెంబర్ 25, ( వార్తా ప్రభ ) :**సేవ, సంక్షేమ లక్ష్యాలతో పిఠాపురం యాదవ సేవ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు.పిఠాపురం పట్టణంలోని స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన సమావేశంలో సంఘ నిర్వహణ కోసం కమిటీని ఎన్నుకున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా ఈగల కొండబాబు, అధ్యక్షుడిగా గింజాల రామకృష్ణను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మఠం లోవరాజు (కౌన్సిలర్), ప్రధాన కార్యదర్శిగా కుండల నాగ సురేష్ కుమార్, కోశాధికారిగా కొల్లుబోయిన దుర్గా ప్రసాద్‌ను నియమించారు. సహాయ కార్యదర్శులుగా కొల్లు అప్పలరాజు, గింజాల నాని, మొల్లి శివ శంకర్ ప్రసాద్‌లను ఎంపిక చేశారు.గౌరవ సలహాదారుడిగా ఈగల త్రిమూర్తులను నియమించగా, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా మఠం సతీష్, కొయ్యన ఫణీంద్రలను ఎన్నుకున్నారు.అలాగే పలువురు కమిటీ సభ్యులు సంఘ బాధ్యతలు స్వీకరించారు.ఈ సమావేశంలో సంఘ లక్ష్యాలు, రాబోయే కార్యాచరణపై చర్చించామని, రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు, పేదల సంక్షేమం, విద్యా సహాయం, సామాజిక ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం.

### కట్టుబట్టలతో నిలిచిన బాధిత కుటుంబం.

**చల్లపల్లి: అవనిగడ్డ: డిసెంబర్ 25(వార్తాప్రభ ప్రతినిధి)**విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం ఆయన సంఘటన చల్లపల్లి మండలం, లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది.. రామానగరం తోటవారి బజార్లో బడ్డీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వెలగం అనురాధకు చెందిన తాటాకు ఇంట్లో ఒక్కసారిగా మంటలు రావటంతో, స్థానికుల సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.. కుమార్తె ఫీజు కోసం దాచిన పది హేన వేల రూపాయలు మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు.ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబం కట్టుబట్టలతో నిలిచింది.

# క్రీస్తుమార్గం అనుసరణీయం

### వైసిపి నేత తన్నీరు

### క్రిస్ మస్ సందర్భంగా వృదు లకు, వితంతువులకు కొత్త వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ




**పెనుగంచిప్రోలు, డిశంబర్ 25( వార్త ప్రభ )** ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని అందరం క్షమాగుణం కలిగి ఉందామని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో పెనుగంచిప్రోలు గ్రామం సత్రం సెంటర్, బీసీ కాలనీ నందు రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండుగ అని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అనేది ఏసుక్రీస్తు బోధనల ద్వారా తెలుస్తుంది అన్నారు. ప్రతి సంవత్సరం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బత్తుల రామారావు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు, వితంతువులకు నూతన వస్త్రాలను, దుప్పట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, గుత్తా శంకర్ రావు, జగ్గయ్యపేట పట్టణ పార్టీ పటాన్ ఫిరోజ్ ఖాన్, అధ్యక్షులు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జడ్పిటిసి సభ్యులు వూట్లనాగమణి, నాగేశ్వరరావు, ఏసుపోగు శ్రీనివాసరావు, ఎంపీటీసీ కాకాని శ్రవంతి , హరి.గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్, ఉన్నం శ్రీనివాసరావు, పొన్నం వెంకటేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు బాసిపోగు ఆనంద్ పాల్, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శీను, మండల సోషల్ మీడియా నల్లబోతుల వెంకటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ తెదేపా మహిళా కమిటీ నియామకం

### ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సూచన లతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ కమిటీ ప్రకటన

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ నసీమా, పితాని పద్మ నియామకం





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో టిడిపి పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ కమిటీని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ గురువారం ప్రకటించింది. పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా షేక్ నసీమా, ప్రధాన కార్యదర్శిగా పితాని పద్మ లను నియమించటం జరిగింది. వీరిద్దరితో పాటు మరో 16 మందితో టిడిపి పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ కమిటీ ను ప్రకటించారు.కాగా అధ్యక్ష కార్యదర్శి ఇద్దరూ తమకు ఇంతటి భాధ్యతలు అప్పగించిన తెదేపా అధిష్ఠానం కి కృతజ్ఞతలు తెలిపారు. అధినాయకులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెదేపా పార్టీని ఇంకా బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తామని చేప్పారు. తమకు తగినంత గుర్తింపు ఇచ్చిన విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాగ్ చిన్ని కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిన కూటమి శ్రేణులు.



**అవనిగడ్డ: డిసెంబర్ 25(వార్తాప్రభ ప్రతినిధి )** దివంగత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకల సందర్భంగా అమరావతిలో నిర్వహించిన దివంగత నేత విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గం నుండి కూటమి శ్రేణులు తరలివెళ్లారు. రాజధాని ప్రాంతం వెంకటపాలెం సమీపంలో ఏర్పాటు చేసిన 13 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు.ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి హాజరయ్యేందుకు వీలుగా అవనిగడ్డ నుండి ఏర్పాటు చేసిన బస్సులను దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కూటమి ముఖ్య నేతలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు

# విజయవాడ పార్లమెంట్ టీ డీపీ అధికార ప్రతినిధి గా నల్లమోలు



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 25(వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన పెనుగంచి ప్రోలు కు చెందిన నల్లమోలు వెంకట శివరామ ప్రసాద్ కు అభిమానులు మాదల శ్రీనివాస్, పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోళ్ల రవికుమార్, ఆ కాకాని శ్రీనివాసరరావు, కొమర గిరి రఘు రామారావు,కట్ట సత్యం అభినందనలు తెలిపారు..

# టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా దుర్గారావు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):** టీడీపీ ఎన్టీఆర్ జిల్లా కమిటీలో కొండపల్లి మున్సిపాలిటీ నేతలకు పెద్దపీట వేశారు. నలుగురు నేతలకు కీలక పదవులు పదవులు దక్కాయి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు నియమితులైన విషయం తెలిసిందే! జిల్లా అధికార ప్రతినిధిగా ఇబ్రహీంపట్నానికి చెందిన కారుమంచి దుర్గారావు నియమితులయ్యారు. ఈయన ఎస్సీ సెల్ నాయకుడిగా గతంలో పోరాటాలు నిర్వహించారు. వీరి నియామకం పట్ల టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# పాధర్ కామ క్రీస్తు రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు......





**పెనుగంచిప్రోలు, డిశంబర్ 25( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆర్ సి యం చర్చ్ ముచ్చింతాల విచారణ గురువు కామ క్రీస్తు రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు నిర్వహించడం జరిగింది, అలాగే పెనుగంచిప్రోలు సీయోను ఫెయిత్ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ వేడుకలు పెనుగంచిప్రోలు గ్రామంలోని సీయోను ఫెయిత్ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఏర్పట్టు చేసిన ఈరోజు క్రిస్మస్ పర్వదినోత్సవం వేడుకల్లో భాగంగాఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్టమస్ పండుగ వేడుకలు ఘనంగా పాస్టర్ ఐలుపోగు జయరాజ్ ఐలుపోగు.రాజేష్ పాల్ .ఐలుపోగు.రాజేశ్వరి ఐలుపోగు గ్రేస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగాఆర్ సి యం చర్చ్ పాధర్ కామ క్రీస్తు రాజు, పాస్టర్ జయరాజు, రాజేష్ పాల్ మాట్లాడుతూలోకంలో ఉన్న ప్రతి మానవాళి కొరకు దేవుడైన యేసుక్రీస్తు మానవరూపిగా జన్మించిన శుభదినమే క్రిస్మస్ పండుగ అన్నారు. , విశ్వాసుల అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలపి ప్రతీ ఒక్కరూ క్రీస్తు బోధనలు శాంతి, సమాధానం, ప్రేమ, కరుణ కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా ఈరోజు నుంచి ఆర్ సి యం చర్చి విచారణ లల్లో మరియు సీయోను ఫెయిత్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమం లైవ్ టెలికార్స్ తో యూట్యూబ్ ఛానల్ లో కూడా టెలికామ్ చేయబడును ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రార్థనా మందిరాలల్లో ఎంతో గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ దేవుని సందేశాలు దేవుడు వాక్యం యొక్క ఉపదేశం ప్రతి ఒక్కరు విని పరిశుద్ధ మనసుతో మారుమనస్సు పొంది బాప్టిజం పొంది దేవుని రాకపోర్పు ఎదురు చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో విచారణ బో ద కులు,సంఘ పెద్దలు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.అలాగే పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్ల పాడు గ్రామం లో సి ఎస్ ఐ చర్చి పాధర్ రాజు ప్రత్యేక పార్థనలు చేశారు, సంఘ సభ్యులు సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సభ్యులకు పంపిణీ చేశారు. కీర్తీ శేషులు దేవా కర్ణ మ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు డైద ఆనందరావు తీ సు కొచ్చిన దుపట్లను ఎం.టి.టి. సి. పొం దూరి విజయ లక్ష్మి పొందూరి సుధాకర్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు..

# మున్సిపల్ కార్మికులతో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్న కమిషనర్



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్టమస్ వేడుకలలో మున్సిపల్ కమిషనర్ వి వెంకటరత్నం పాల్గొన్నారు. కేజ్ కట్ చేసి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు మున్సిపల్ కమిషనర్. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పండగ రోజుల్లో కూడా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రభువు ఆశీస్సులు ఉండాలని, నిజాయితీతో కష్టపడి, సాటివారికి తమ వంతు సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్, శానిటరీ మేస్త్రి బి శ్రీను , కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ జి సురేష్ , టి కృష? ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# లక్కీ సిగ్నేచర్ వస్త్ర దుకాణం ప్రారంభించిన నటి మీనాక్షి చౌదరి



**కాకినాడ, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ నగరంలో సంక్రాంతి వస్తున్నాం సినిమాలో విక్టరీ వెంకటేష్ సరసన నటించిన నటి మీనాక్షి చౌదరి సందడి చేశారు. గురువారం మెయిన్ రోడ్లో లక్కీ సిగ్నేచర్ ఫ్యామిలీ షో రూంను ఆమె ప్రారంభించి హాజరైన ప్రేక్షకులను తన అభివాదాలు ముద్దు ముద్దు మాటలతో ఆనంద పరిచారు. పూర్తి మహిళల



కోసం ఏర్పాటు చేసిన ఈ షోరూంలో అందరి శుభాశీస్సులు అందించాలని మీనాక్షి కోరారు సూచించారు. మహిళల కోసం చీరలు, గాగ్రాలు, లెహంగాలు, ఎన్నో రకాలను అందుబాటు ధరలో అందిస్తోందన్నారు.నటి మీనాక్షిని చూసేందుకు హాజరైన ప్రేక్షక జనం ఎగబడ్డారు. దీంతో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. లక్కీ షో రూంను ఆమె తిరిగి రకరకాల చీరలను తిలకించగా వాటి వివరాలను సిబ్బంది మీనాక్షికి తెలియజేశారు.

# భారతదేశాన్ని అగ్రగామిగా చూడటమే వాజ్ పేయి గారి ప్రధాన ధ్యేయం

**ఎందరికో ప్రేరణగా నిలిచిన అటల్ బిహారీ వాజ్ పేయి గారి ఆశయాలు సాధిస్తాం.**
**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎంతో మందికి ప్రేరణను ఇస్తూ రాజనీతి కోవిదునిగా సమున్నత స్థానంలో నిలిచిన అటల్ బిహారి వాజ్ పేయి గారు ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా చూడటమే ప్రధాన ధ్యేయంగా కృషి సల్పారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వాజ్ పేయి సామాన్య పౌరుల కష్టాలను అర్థం చేసుకున్నారు. ప్రభుత్వానికి దక్షత ఉంటే ఎంతటి పరివర్తనను తీసుకురావచ్చో చేతల్లో చూపించారన్నారు.సర్వ శిక్షా అభియాన్ వల్ల పేదలకు ఆధునిక విద్యను అందుబాటులోకి తెచ్చిందన్నారు. అనేక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు వాజ్ పేయి ఆధ్వర్యంలోని ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు.వాజ్ పేయి శత జయంతి వేళ ఆయన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనల్ని మనం పునరంకితం చేసుకోవాలన్నారు. వాజ్ పేయి గారు అనుసరించిన సుపరిపాలన, ఐక్యత, ప్రగతి అనే నియమాలను ప్రధాని మోదీ ప్రభుత్వం ద్వారా నెరవేరబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరావు (బాల), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గాజా వాసులను వెంటాడుతున్న మృత్యువు



గాజా : ఇప్పటికే అనేక కష్టాలను ఎదుర్కొంటున్న గాజావాసులను కొత్త ఇబ్బందులు చుట్టుముడుతున్నాయి. వైద్య సాయం కోసం ఎదురు చూపులు చూస్తున్న గాజా వాసుల విషయంలో ఇజ్రాయిల్ మరింత అమానుషంగా వ్యవహరిస్తోంది. వారిని మృత్యుముఖంలోకి నెడుతోంది. గాజాలో ఆరోగ్య వ్యవస్థ ఇప్పటికే కుదేలయింది. తాజాగా ఇజ్రాయిల్ చర్యలతో ఏ క్షణాన అయినా కుప్పకూలిపోయే ప్రమాదం తలెత్తింది. గాజాలోకి వైద్య పరికరాలు, మందులు ప్రవేశించకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటుండడంతో వేలాది మంది రోగులను మృత్యువు వెంటాడుతోంది. గాజాలోని ఆస్పత్రులలో పరిస్థితి దారుణంగా, భయానకంగా ఉన్నదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ మునీర్ అల్-బర్ష్ తెలిపారు. అత్యవసర వైద్య సరఫరాలను ఇజ్రాయిల్ అడ్డుకుంటోందని, ఫలితంగా కీలక కేసులకు వైద్యులు చికిత్స అందించలేకపోతున్నారని చెప్పారు. అయితే, అత్యవసర మందులు, వైద్య పరికరాలను గాజాలోకి ఇజ్రాయిల్ సైన్యం అనుమతించకపోవడంతో రోగుల ప్రాణాలు కాపాడేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరవుతున్నాయని గాజా వైద్యులు చాలా కాలంగా చెబుతూనే ఉన్నారు. అక్టోబరులో కాల్పుల విరమణ అమలులోకి వచ్చినప్పటికీ హమాస్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘిస్తోంది. వైద్య సహాయక వాహనాలను గాజాలోకి ప్రవేశించనివ్వడం లేదు. దీంతో మందులు, వైద్య సరఫరాల కొరత తీవ్రంగా ఉన్నదని, ముఖ్యంగా శస్త్రచికిత్సలు చేసేందుకు అవసరమైన సామగ్రి అందుబాటులో లేదని వైద్యులు చెబుతున్నారు. దీనికితోడు కరెంటు కష్టాలు, జనరేటర్ల కొరత వెంటాడుతోందని వారు తెలిపారు.30 సంవత్సరాల క్రితం పాలస్తీనా అథారిటీ ఏర్పడిన తర్వాత ఇంతటి ప్రమాదకర పరిస్థితి ఎన్నడూ ఎదురవలేదని మునీర్ అల్-బర్ష్ చెప్పారు. రెండు సంవత్సరాలకు పైగా కొనసాగిన యుద్ధంలో దాదాపు గాజా ఆస్పత్రులన్నింటి పైన దాడులు జరిగాయి. ఫలితంగా వైద్య సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. 34 ఆస్పత్రులు సహా 125 ఆరోగ్య కేంద్రాలకు నష్టం వాటిల్లింది. 1,700 మంది ఆరోగ్య కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. 95 మంది పాలస్తీనా వైద్యులు, సిబ్బంది ఇజ్రాయిల్ వద్ద బందీలుగా ఉన్నారు. ఇజ్రాయిల్ దాడులలో గాయపడిన వేలాది మంది బాధితులు విదేశాలలో చికిత్స పొందేందుకు అనుమతి కోసం నిరీక్షిస్తున్నారు. చికిత్స అందకపోవడంతో సుమారు నాలుగు వేల మంది గ్లకోమా రోగులు శాశ్వతంగా కంటిచూపును కోల్పోయే ప్రమాదం తలెత్తింది. విదేశాలలో చికిత్స కోసం అనుమతి పొందేందుకు దరఖాస్తు చేసుకున్న 1,156 మంది రోగులు అది రాకముందే ప్రాణాలు కోల్పోయారు. అలాగే, గూడును కోల్పోయి తాత్కాలిక శిబిరాలలో తలదాచుకుంటున్న 40 వేల మంది గరిణేుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఐదు సంవత్సరాల లోపు వయసున్న మూడు లక్షల మందికి పైగా పిల్లలు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు.

# కువైట్‌లో ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు



కువైట్‌లోకి ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు విధించారు. కొత్త ఎగ్జిక్యూటివ్ నిబంధనల కింద ఈ వీసాలపై నెలకు 10 కువైటీ దినార్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబర్ 23 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి ఈ కొత్త నిబంధనలు విజిటర్లు, ఇన్వెస్టర్లు, ఉద్యోగులు, రెసిడెంట్స్‌కు వర్తిస్తాయని కువైట్ హెూం మంత్రిత్వశాఖ వెల్లడించింది. వీసా కేటగిరీల్లో నివాస ప్రక్రియను క్రమబద్ధీకరించే లక్ష్యంతో వీటిని తీసుకు వచ్చారు. మరోవైపు విదేశీయులు తమ జననాల్ని నమోదు చేసుకోవడానికి 4 నెలల సమయం ఇచ్చారు. అది దాటితే జరిమానాలు విధించనున్నారు. మొదటి నెలలో రోజుకు 2 కువైటీ దినార్లు.. మొదటి నెల అనంతరం రోజుకు 4 కువైటీ దినార్లు చెల్లించాల్సి ఉంటుందని నిబంధనల్లో పేర్కొన్నారు. డొమెస్టిక్ వర్కర్స్‌కు సంబంధించిన నిబంధనలను అక్కడి ప్రభుత్వం రెగ్యులేట్ చేసింది. వారి వయసు 21-60 మధ్యలో ఉండాలి. యజమాని అభ్యర్థన మేరకు ఈ ప్రవేశ అనుమతులు జారీ చేస్తారు. ఈ రెసిడెన్సీ పర్మిట్ ఉన్న కార్మికులు నాలుగు నెలలపాటు కువైట్ వెలుపల ఉండేందుకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత స్పాన్సర్ .. ఆబ్సెన్స్ పర్మిట్‌కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. లేకపోతే రెసిడెన్సీ రద్దవుతుంది.

## ఒడిశాలో ఎన్‌కౌంటర్..

# మహిళా కేడర్ సహా ముగ్గురు మృతి



భువనేశ్వర్ :ఒడిశాలో జరిగిన ఎన్ కౌంటర్‌లో మహిళా కేడర్ సహా ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు గురువారం ప్రకటించారు. కంధమాల్ జిల్లాలో బెలెర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలోని గుమ్మా అటవీ ప్రాంతంలో బుధవారం రాత్రి ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుండి రివాల్వర్, 303 రైఫిల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రహస్య సమాచారం మేరకు, ఒడిశా పోలీసులకు చెందిన ఎస్‌ఒజి (స్పెషల్ ఆపరేషన్ గ్రూప్)మొబైల్ బృందం అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కాల్పులు జరిగాయని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సిపిఐ(మావోయిస్ట్) ఏరియా కమిటీ సభ్యులు బారి అలియాస్ రాకేష్, దళ సభ్యులు అమృత్‌లు మరణించారని, వారిపై రూ.23.65లక్షల రివార్డు ఉందని అన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి గురువారం ఉదయం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని, మహిళా కేడర్‌ను గుర్తించాల్సి వుందని అన్నారు. కూంబింగ్ కొనసాగుతోందని అన్నారు. ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లాలో డిజిపి వైబి ఖురానియా ఎదుట 22మంది మావోయిస్టులు లొంగిపోయిన మరుసటి రోజు ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.

# 17 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కి చేరనున్న

## బిఎన్‌ఎస్ పార్టీ ఛైర్మన్ తారిక్ రెహమాన్



ఢాకా : బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) యాక్టింగ్ ఛైర్మన్ తారిక్ రహ్మాన్ 17 సంవత్సరాల ప్రవాసం తర్వాత గురువారం ఢాకా చేరుకున్నారు. దీంతో ఆయన కోసం భారీగా జనం తరలివచ్చారు. హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమా నాశ్రయం వద్ద 300 అడుగుల రోడ్డు సమీ పంలో ఆ పార్టీ కార్యకర్తలు, జనం ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. రెహమాన్ రాక కోసం దేశం నలుమూలల నుంచి నాయకులు, కార్య కర్తలు ఢాకాలో గుమి గూడారు. బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్, మాజీ ప్రధాని బేగం ఖలీదా జియా కుమారుడే ఈ రెహమాన్.

# గరుడ పురాణం ప్రకారం అబద్ధం చెప్పే వారికి ఎలాంటి శిక్షలు పడతాయయో తెలిస్తే వెన్ను వణకాల్సిందే..



అష్టాదశ పురాణాల్లో గరుడ పురాణానికి ఎంతో ప్రత్యేకత ఉంది. గరుడ పురాణానికి చాలా ప్రాశస్త్యం ఉంది. ఈ గరుడ పురాణాన్ని వ్యాస మహర్షి రచించాడు. శ్రీ మహా విష్ణువు అధినేత. దీనికి మహాపురాణ్ అని పేరు. ఈ గ్రంథం ప్రజలు చెడు పనులను విడిచిపెట్టి మంచి జీవితాన్ని గడపాలని సూచిస్తుంది. ఏ పాపాలు చేస్తే ఏ శిక్షలు పడుతాయో తెలుపుతుంది. గరుడ పురాణం ప్రకారం మరణం తరువాత ఆత్మ యమరాజు ఆస్థానానికి చేరుకుంటుంది. అక్కడ చేసే ప్రతి పాప కార్యానికి శిక్ష విధిస్తారు. తమ జీవితాన్ని అబద్ధాలు చెబుతూ గడిపేసిన వారికి ఈ నరకంలో శిక్షించబడతారు.గరుడ పురాణం హిందూ మత గ్రంథంలోని 18 మహాపురాణాలలో ఒకటి. ఈ పురాణంలోని విషయాలు గరుత్మంతుడి సందేహాలను తీర్చడానికి శ్రీ మహా విష్ణువు చెప్పే సమాధానాలుగా కనిపిస్తాయి. దేహాన్ని వదిలిన అనంతరం ఆత్మ ప్రయాణంజీవికి ఎదురయ్యే పరిస్థితులు ఈ పురాణంలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో చేసే మంచి లేదా చెడు పనులు అన్నీ లెక్కించబడతాయి. మరణం తర్వాత వాటి ఫలాలను ఖచ్చితంగా పొందుతారు. ఇదే విషయాన్ని గరుడ పురాణం వెల్లడిస్తోంది. ఇందులో జననం నుంచి మరణం, స్వర్గం, నరకం, యమలోకం, పునర్జన్మ, అధోగతి మొదలైనవన్నీ వివరంగా వివరించబడ్డాయి.గరుడ పురాణంలో చెప్పబడినది ఏమిటంటే.. మరణం తరువాత, చెడు పనులు చేసేవారి ఆత్మలు నేరుగా నరకానికి వెళతాయి. ఇక్కడ వారికి నేరాలకు తగిన శిక్షలు విధిస్తారు. ఎలాంటి శిక్షలను విధిస్తారనేది తెలిస్తే ఆత్మ వణికిపోతుంది. గరుడ పురాణం ప్రధానంగా 16 నరకాలను వివరిస్తుంది. ఈ 16 నరకాలలో.. పాపాల ప్రకారం శిక్షను పొందుతారు. ఎవరైనా చనిపోయినప్పుడు.. యమదూతలు అతని ఆత్మను యమ ధర్మ రాజు ఆస్థానానికి తీసుకువెళతారని.. అక్కడ త్రగుప్తుడు అతని కర్మ గురించి తెలియజేస్తాడని గరుడ పురాణం చెబుతుంది. దీని తరువాత అతని చర్యలను బట్టి అతనికి ఏమి శిక్ష విధించాలనేది నిర్ణయించబడుతుంది. కనుక జీవితంలో మంచి పనులు చేయడంతో పాటు, ఎల్లప్పుడూ నిజమే మాట్లాడాలి. ఎవరికీ హాని చేయకూడదు.అబద్ధం చెప్పేవారికి నరకంలో ప్రత్యేక శిక్షలు విధించే నిబంధన ఉంది. ఎవరైనా సరే అబద్ధాలు చెప్పి చాలాసార్లు తప్పించుకుని ఉండవచ్చు.. అయితే ఇలా అబద్ధాలు చెప్పి శిక్ష నుంచి ఎవరూ శాశ్వతంగా తప్పించుకుంటారని ఎప్పుడూ అనుకోవద్దు. ఎందుకంటే మరణించిన తర్వత మీ ఆత్మ మీరు చెప్పే అబద్ధాలకు యమ ధర్మ రాజు ఆస్థానంలో జవాబు చెప్పాల్సి ఉంటుంది.యమ ధర్మ రాజు ఆస్థానంలో అబద్ధాలు చెప్పే వారి ఆత్మలను వదిలిపెట్టరు. చెప్పిన అందాలకు శిక్షించబడతారు. అబద్ధాలు చెప్పే వారిని తప్త కుంభ నరకానికి పంపిస్తారు. ఈ నరకంలో చుట్టూ అగ్ని మండుతుందని.. వేడి నూనె.. ఇనుప పొడి ఉండి కణకణమండే కుండలు ఉంటాయని చెబుతారు. యమ దూతలు అబద్ధాలు చెప్పే పాపాత్ముల ముఖాన్ని ఈ వేడి కుండలోకి పెడతారు. మండే అగ్ని లోకి పడేస్తారు.

# డయాబెటిస్ ను ఈజీగా కంట్రోల్ చేసే సీక్రెట్స్ ఇవే..!

డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవడానికి 9 సులభమైన మార్గాలు ఉన్నాయి. డయాబెటిస్ నియంత్రణకు ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. మీ రోజువారీ అలవాట్లలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా షుగర్ లెవెల్స్ ను అదుపులో ఉంచుకోవచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం వల్ల శరీరం ఇన్సులిన్ ను బాగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నడవడం వల్ల బరువు కూడా తగ్గి డయాబెటిస్ ముప్పు తగ్గుతుంది. ఒత్తిడి వల్ల షుగర్ లెవెల్స్ పెరగొచ్చు. ధ్యానం, డీప్ బ్రీతింగ్ లాంటివి చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మనసు ప్రశాంతంగా ఉంటే ఆరోగ్యం కూడా బాగుంటుంది.ఆరోగ్యకరమైన సమతుల్యమైన ఆహారం తినడం చాలా ముఖ్యం. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న తృణధాన్యాలు (రాగులు, జొన్నలు), కొవ్వు తక్కువగా ఉండే ప్రోటీన్లు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినండి. ఇవి రక్తంలో చక్కెరను నిదానంగా పెంచుతాయి.నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవకుండా ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా అవసరం. నీరు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి.గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను కాపాడతాయి. ఇది జీవక్రియను పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. రోజుకు రెండుసార్లు గ్రీన్ టీ తాగడం మంచిది.

# నవజాత శిశువు అంబులెన్సుతో ప్రాణం దక్కింది



**కామారెడ్డి, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లింగంపేట్ మండలం ఎల్లమ్మ తండకు చెందిన మంక్తి అనే మహిళకు 7వ నెలలో హెూమ్ డెలివరీ జరిగింది. ఆడ శిశువు బరువు కేవలం 1 కిలో మాత్రమే ఉండటంతో పాటు శ్వాసకోశ సమస్యలు, డల్ యాక్టివిటీ కనిపించాయి. వెంటనే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు తరలించగా ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జీజీహెచ్‌కు రెఫర్ చేశారు. నావజాత శిశువు అంబులెన్సులో ఐ వి ద్రావణం, ఆక్సిజన్, అంబుబ్యాగ్ సపోర్ట్‌తో పాటు ఇన్క్యుబేటర్‌లో అత్యంత జాగ్రత్తగా శిశువును తరలించారు. ఈ కీలక సమయంలో అంబులెన్స్ పైలట్ అస్లాం, ఈఎంటి కృష్ణస్వామి సమన్వయంతో పని చేసి శిశువుకు ప్రాణం నిలిపారు. శిశువు తండ్రి గోవింద్ అంబులెన్స్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజారోగ్య సేవల్లో నావజాత శిశువు అంబులెన్సుల ప్రాధాన్యతకు ఇది మరో ఉదాహరణగా నిలిచింది.

# బృందావన్ కాలనీలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ....

**అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.....**



**నేరేడ్ మెట్, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజ్‌గిరి నియోజకవర్గం నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పిట్టల మోహన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామి ఆశీస్సులు భక్తులందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో కలిసి పాల్గొనడం భారతీయ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని అన్నారు.ఈ మహా పూజలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జి.కె. హనుమంత్ రావు, మురుగేష్, చిన్నా యాదవ్, కరంచంద్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, శివ గౌడ్, సాయి గౌడ్, నవీన్ రాజ్, అరవింద్, రాజేష్ గౌడ్, సుమన్ గౌడ్, సుమన్ సింగ్, కుమార్, నర్సింగ్, అరుణ్, శోభా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. .

# గ్రామాల్లో దశలవారీగా అభివృద్ధి చేస్తాం- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**అదిలాబాద్ డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మీరిచ్చిన అధికారంతో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ బరోసా ఇచ్చారు.మావల మండలంలోని బట్టిసావర్గామ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు బీజేపీలో చేరారు.వారికి ఎమ్మెల్యే ఖండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అదేవిధంగా ఇటీవల గెలిచిన ఉప సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బీజేపీ మరింత బలోపేతం అవుతోందన్నారు.రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, సర్పంచి ఎన్నికల్లో ఓడిన వారు అసంతృప్తి గురికావద్దన్నారు.తానే మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడినా, నాలుగోసారి గెలుపొందానని గుర్తు చేశారు.గ్రామంలో అందరికీ ఒక్క ఇల్లు అందేలా తనవంతు కృషి చేస్తానని,దానికోసం దశలవారీగా ఇండ్ల మంజూరుకు ప్రయత్నాలు చేపట్టడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్,రఘుపతి, లాలామున్నా ,సూర్య ,లక్ష్మన్న ,నికిల్ రాజేష్ ,పలువురు నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన లో అప్రమత్తంగా ఉండండి కమిషనర్ ఎన్.మౌర్య



**అనంతపురం, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శుక్రవారం (డిసెంబర్ 26న) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య గురువారం అధికారు లను ఆదేశించారు. గురువారం ఉదయం ముఖ్యమంత్రి పాల్గొననున్న సంస్కృత విద్యాపీఠం, డిస్ట్రిక్ పోలీస్ ఆఫీస్ వద్ద ఏర్పాట్లతో ముఖ్యమంత్రి వెళ్లే మార్గాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాల్లో రోడ్లపై గుంతలు లేకుండా పూడ్చాలని, డివైడర్లకు రంగులు వేయాలని తెలిపారు. డివైడర్ల మధ్యలో మొక్కలు ఏర్పాటు చేయాలని, రోడ్లపైన మట్టి లేకుండా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆయా మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటన లో కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా, బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. కమిషనర్ వెంట టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, డి.ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# కృత్రిమ మేధాశక్తితో ఆధ్యాత్మికతను జోడిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు



**భీమునిపట్నం, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్రిమ మేధాశక్తితో ఆధ్యాత్మికతను సమన్వయం చేసుకుంటే అదుతేలు సృష్టించవచ్చు అని పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అన్నారు. గురువారం భీమిలి ఆశ్రమం 24వ వార్షికోత్సవ సభ ఆశ్రమ ప్రాంగణంలో పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా వారి అధ్యక్షతన ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందరరేగా పీఠాధిపతి ఉమర్ అలీషా అనుగ్రహభాషణ చేస్తూ ఆధునిక విజ్ఞానాన్ని ఆధ్యాత్మిక తత్వంతో మేళవించుకొని, మానవత్వపు విలువలతో పయనిస్తే ఆనందమయ జీవితాన్ని పొందవచ్చని అన్నారు. మన దైనందిన జీవన విధానంలో ఎన్నో సమస్యలు, క్షణికావేశాలు అరిషడ్వర్గాల వల్ల ఏర్పడి, మన మనసులో తుఫానులా విజృంభించి, అల్లకల్లోలం చేస్తున్న తరుణంలో ఆధ్యాత్మిక తత్వంతో శాంతిని, తృప్తిని పొంది తరించవచ్చు. దాని కోసం ప్రతి ఒక్కరూ త్రయీసాధన మార్గాన్ని అనుసరించాలి. తద్వారా శరీర తత్వానికి భుక్తి, మానసిక తత్వానికి తృప్తి, ఆత్మ తత్వానికి ముక్తి అనే మూడు ప్రసాదాలు లభిస్తాయి. అలాగే సహనంతో, సుఖ సంతోషాలతో జీవించే అవకాశం కలుగుతుంది. మనతోపాటు మన తోటి మానవాళికి సేవా విధానంలో తోడ్పడినట్లయితే, సామాజిక సేవ నేత్రము, ఆధ్యాత్మిక సేవ నేత్రము అనే రెండు నేత్రాలు వికసించి, ఈశ్వరత్వాన్ని మానవత్వం రూపంలో పొంది తరించవచ్చు అన్నారు. ఈ దృక్పథంతోనే ప్రతి ఒక్కరూ ప్రకృతిని పరిరక్షించుకోవడం కోసం, గురుదక్షిణగా మూడు మొక్కలు ప్రతి సంవత్సరం నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. తరువాత మరొక అతిథి ఆచార్య డి.వేంకట రావు మాట్లాడుతూ గురువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ముఖ్యాతిథిగా పాల్గొన్న సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీ జి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా అక్కుభొట్లు శర్మ ప్రసంగిస్తూ అద్వైత వేదాంత తత్వాన్ని ఈ పీఠంలో సూఫీ తత్వంతో మేళవిస్తూ, ఆచరణాత్మకంగా ప్రబోధిస్తున్నారు. ఈ పీఠం ఆరవ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా మహాకవి రచించిన సూఫీ వేదాంత దర్శము గ్రంథాన్ని అభ్యసించి, తత్వ జ్ఞానం పొంది జన్మ సార్థకతకు ప్రయత్నిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి గంగరాజు, సూరంపూడి వీరభద్రరావు, ఎస్.వి సత్యనారాయణ తదితర పుర ప్రముఖులు . మాధురి ఆలపించిన గీతం సభ్యులను రంజింపజేయగా, ప్రొఫెసర్ డా. ఆనంద్ పింగళి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ చేపడుతున్న సేవలను సభకు వివరించారు.ఈ సందరరేగా ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు దుప్పట్లు, బియ్యం కిట్లు దాతల సహకారంతో అందజేసారు ఈ కార్యక్రమంలో పీఠం సెంట్రల్ కమిటీ సభ్యుల ఎన్.టి.వి. ప్రసాద్ వర్మ, భీమిలి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

# ఈ నెల 27 న భీమిలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**భీమునిపట్నం డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు తెలిపారు. ఈ జాబ్ మేళా లో 15 పైగా కంపెనీలు పాల్గొం టాయని 800 పైగా ఖాళీల భర్తీకి ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, పదవతరగతి నుండి ఎనీ డిగ్రీ, ఐటి ఐ, డిప్లొమా చదివన ఆసక్తి గల అభ్యర్ధులు నైపుణ్యం.ఏపీ. జి ఓ వి. ఇన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని అడ్మిట్ కార్డ్ తో హాజరు కావాలని తెలియజేసారు.స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉందని మరిన్ని వివరాలు కు 9014758949 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు. అలాగే అదేరోజు భీమిలి పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న స్కిల్ హబ్ లో ఐటీ సెక్టార్ కి చెందిన సెక్యూరిటీ ఎనాలిసిస్ట్ కోర్స్ కి ఎనీ డిగ్రీ లేదా ఎనీ బీటెక్ అర్హత కలిగి ఆసక్తి కలిగిన యువతీయువకులు దరఖాస్తు చేసు కోవచ్చని, ఉచిత శిక్షణ అనంతరం ఉద్యోగవకాశాలు కల్పించబడతాయని తెలిపారు.

# ముమ్మరంగా వరి నాట్లు



**చాగల్లు (తూర్పు గోదావరి) డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : చాగల్లు మండలంలో చాగల్లు, నేలటూరు, మల్లవరం, మార్కొండ పాడు, చంద్రవరం, దారవరం, నందిగంపాడు గ్రామాల్లో దాల్వా వరి సాగు ప్రారంభమంది. బెంగాల్ నుండి వచ్చిన వాళ్లు 12 మంది గ్రూపు ఎకరానికి రూ. 4200 చొప్పున రోజు మూడు ఎకరాలు నుండి నాలుగు ఎకరాలు వరకు వరి నాట్లు వేయడం ప్రారంభించారు. ఈ విషయాన్ని నందిగం పాడు గ్రామానికి చెందిన మేస్త్రి పసుమర్తి రాంబాబు తెలిపారు.

# అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్సెలెన్స్ అవార్డు



**అనంతపురం, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సాహితీ సాంస్కృతిక రంగా లలో గత రెండు దశాబ్దాలుగా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న విశేష కృషిని గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్సెలెన్స్ అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో డిసెంబరు 12 నుండి 27 వరకు ఆటా వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందరరేగా 27 వతేది సాయంత్రం రవీంద్ర భారతిలో జరగనున్న ఆటా ముగింపు ఉత్సవసభలో ఈ అవార్డును హరినాథరెడ్డి అందుకోనున్నారు. డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతంలో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు. సాధన పత్రికపై వీరు వెలువరించన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడెమీ యువపురస్కారం కూడా 2014 లో అందుకొన్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలీన విషయాలపై వందలాది వ్యాసాలు రాశారు. కేవలం సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన %ం% అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తది తర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్య క్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత దశాబ్దాకాలంగా రాయలసీమ మహాకవిసమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా సాహిత్య కార్య క్రమాలు, ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శ నలు నిర్వహిస్తూ కొత్తతరం సాహిత్యరంగలోకి రావడానికి కృషి చేశారు. వేమన భావజాలం విద్యార్థులలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఏడాది వంద విద్యాసంస్థలలో పద్యపోటీలు నిర్వహిస్తున్నారు. ఆటా ఆహ్వానం పై చికాగో, నాటా ఆహ్వానం పై డల్లాస్ వెళ్లి సాహితీసభలలో పాల్గొన్నారు. అక్కడ అనేక సంస్థలనుండి ఇదివరకే పురస్కారాలు కూడా అందుకున్నారు.

# చరిత్రలోకి సృష్టికర్త ఆగమనమే.. క్రిస్మస్..!

## -స్నేహితుల క్రిస్మస్ వేడుకలో యూఈఎస్ఐ ప్రతినిధి రవికుమార్



**విశాఖపట్నం, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సృష్టికర్త తానే స్వయంగా మానవ చరిత్రలోకి మానవుడిగా రావడమే క్రిస్మస్ పండగ అంతరార్థమని యూనియన్ ఆఫ్ ఎవాంజలికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా(యూఈఎస్ఐ) రాయలసీమ ప్రతినిధి ఆర్ రవికుమార్ స్పష్టం చేశారు. విశాఖపట్నం మద్దిలపాలెం (రేసపువానిపాలెం)లోని క్వర్క్ మెమోరియల్ బాప్టిస్టు చర్చి పాలకమండలి ఆధ్వర్యంలో స్నేహితుల క్రిస్మస్ వేడుకగా జరిగింది. క్రిస్మస్‌కు ఒకరోజు ముందు ఈ సంఘానికి చెందిన విశ్వాసులు, కుటుంబీకులు ఇతర విశ్వాసాలకు చెందిన తమ స్నేహితుల్ని ఆహ్వానించి వారితో కలసి ఈ వేడుక నిర్వహించడం గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ ఆనవాయితీ. ఈ ఏటి స్నేహితుల క్రిస్మస్ అతిథి వక్తగా హాజరైన రవికుమార్

యేసుక్రీస్తు పుట్టుక ఎందుకు ప్రపంచమంతా పండగ వాతావరణం నెలకొంటుంది? అది ఏవిధంగా మనకందరికీ ఉపయోగపడుతుంది? అనే ప్రశ్నతో ఆయన ప్రసంగాన్ని ప్రారంభించి పలు చారిత్రకాంశాలు, వాస్తవాలను ప్రస్తావించారు. సీబీఎస్ఈ ఆరోతరగతి పాఠంలో బస్ కండక్టర్ టు ఫిలింస్టార్ పాఠాన్ని ప్రస్తావిస్తూఅపరకోటీశ్వరుడైనా రజనీకాంత్ మన శ్శాంతికోసం, తన ఆనందం కోసం ఏటా రెండు సార్లు హిమాలయాలకు వెళ్తుంటాడని చెప్పారు. మానవ హృదయంలో దేవుడు పాస్కల్ అనే శాస్త్రవేత్త చెప్పారు. ఏసు పుట్టుక కూడా ప్రజలందరికీ కలుగబోవు మహా సంతోషకరమైన శుభవర్తమానం ఎందువల్లనంటే దేవుడు స్వయంగా మానవ చరిత్రలోకి మానవుడి రావడం చనిపోయి మూడోరోజు లేచి శరీరంతోనే ఆరోహణ మవ్వడమని నిర్ధారించారు. క్రీస్తుశకం 37లో హెబీ గ్రీకు భాషల్లా చరిత్రకారులు రాసిన పుస్తకాలు అప్పటి చారిత్రిక ఆధారాలుగా ఆయన పేర్కొన్నారు. 1930 లో ప్రాంక్ మోరిస్ అనే చరిత్రకారుడు ఏసు క్రీస్తు చనిపోయి తిరిగి మూడోరోజు లేవలేదు అని రుజువు చేయడానికి చేసిన పరిశోధ్యలో దొరికిన ఆధారాలను బట్టి తాను నమ్ముకున్న కాస్తవాలను హు మూవ్డ్ ద స్టోన్ పుస్తకం రాశారన్నారు. క్రీస్తు శకం 53వ సంవత్సరంలో యేసు శిష్యులో ఒక డైన సెయింట్ తోమా (థామస్) భారత దేశానికి వచ్చి క్రీస్తు సువార్తను ప్రకటించాడని ఆయన హతసాక్షి అయినట్టు చెన్నైలో ఆయన సమాధి ఇతర ఆధారాలు ఎన్నో మన భారతదేశం క్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ సందరరేగా ప్రదర్శించిన మిషన్ అమరత్వ పలు సాంస్కృతిక ప్రదర్శనలు హృదయాలను తాకాయి విశేష సంఖ్యలో హాజరైన సందర్శకులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

# అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం



**చల్లపల్లి, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం అయింది. ఈ సంఘటన చల్లపల్లి మండలం, లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. రామానగరం తోటవారి బజార్లో బడ్డీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వెలగం అనురాధకు చెందిన తాటాకు ఇంట్లో ఒక్కసారిగా మంటలు రావటంతో, స్థానికుల సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో అనురాధ కుమార్తె ఫీజు కోసం దాచిన పది హేన వేల రూపాయలు మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు.

# ఏకాదశ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్



**తిరుమల, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రాబోయే వైకుంఠ ద్వార దర్శనాల మహోత్సవమైన కార్యక్రమం మొదలైందని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. అనుగుణంగా లడ్డూ విక్రయశాల, లడ్డూ తయారీ పోటును సందర్శించానని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించానని పేర్కొన్నారు. వంద శాతం అన్ని ఏర్పాట్లు సంత ృప్తికరంగా ఉందని, రోజుకు నాలుగు లక్షల చిన్న లడ్డూలు, 8 వేలు కళ్యాణోత్సవం లడ్డూలు విక్రయిస్తున్నారని తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాల్లో లడ్డూ విక్రయాలు పెరిగే అవ కాశం ఉందని, లడ్డూ నాణ్యత, క్యూలైన్ లో వేచి ఉండే సమయం తగ్గించడం వంటి సౌక ర్యాలపై భక్తుల సంత ృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఎక్కువ లడ్డూలు తయారీని పెంచే చర్యలు తీసు కున్నామని పేర్కొన్నారు. త్వరితగతిన లడ్డూలు భక్తులు పొందేలా విక్రయశాలలో కౌంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# తిరుమలలో శ్రీవాణి టిక్కెట్ల కేటాయింపుల్లో గందరగోళం!



**తిరుమల,డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమలలో శ్రీవాణి టిక్కెట్ల కేటాయింపుల్లో గందరగోళం నెలకొంది. దీంతో ఉదయం నాలుగు గంటల నుండి శ్రీవాణి టికెట్ల కోసం వేచి ఉన్న యాత్రికులు ఆందోళన చేపట్టారు. ఉదయం 6 గంటలకు జారీ చేయాల్సిన శ్రీవాణి టిక్కెట్లను రాత్రి రెండు గంటల తరువాత మంజూరు చేసినట్లు సమాచారం. దీంతో క్యూ లైన్ లో వేచి ఉన్న యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్నమయ్య భవనం ఎదురుగా ఉన్న శ్రీవాణి టికెట్ కౌంటర్ల వద్ద బైఠాయించినట్లు సమాచారం. వందలాది మంది యాత్రికులు శ్రీవాణి టికెట్లు కౌంటర్లు వద్ద బయట నుంచి ఆ దారిలో ఉన్న రాకపోకల వాహనాలను కూడా అడ్డుకున్నట్లు సమాచారం. అయితే టీటీడీ అధికారులు ఆందోళన వ్యక్తం చేసిన యాత్రికుల వద్ద నుండి ఆధార్ కార్డు తదితర ఆధారాలు తీసుకొని వారికి ఈరోజు టికెట్లు కేటాయిస్తామని సముదాయించి పంపేందుకు ప్రయత్నించినట్లు సమాచారం.

# చంద్రగిరిలో ప్రారంభమైన ఎంజీఆర్ ఫిజియోథెరపీ కాలేజీ



**చంద్రగిరి, డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** చంద్రగిరిలో ఎంజీఆర్ ఫిజియోథెరపీ కాలేజీ ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి కాలేజీ యాజమాన్యం, కూటమి ప్రభుత్వ నాయకులు ఘన స్వాగతం పలికా రు. ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఎంజీఆర్ ఫిజియో థెరపీ కాలేజీని ఘనంగా ప్రారం భించారు. అత్యాధునిక సదు పా యాలతో చంద్రగిరిలో ఫిజియోథెరపీ కాలేజీ నిర్మించడం శుభ పరిణామమని వక్తలు పేర్కొన్నారు.

# బండారు మృతికి పలువురు సంతాపం



**పెరవలి డిసెంబర్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తపల్లి అగ్రహారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ విగ్రహ శిల్పి బండారు సాయి బాబా గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందారు. ఈయన మృతి తెదేపా పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ నాయకులు వెల్లడించారు. ఈయన భార్య బండారు వెంకటరమణ ప్రస్తుతం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహి స్తున్నారు, కుమారుడు బాబి తెదేపా పార్టీలో తెలుగు యువతగా బాధ్యత నిర్వహి స్తున్నారు. ఈయన మృతికి మంత్రి కందుల దుర్గేష్ సంతాపం తెలిపారు. అలాగే స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుపల్లి శేషారావు, తెదేపా జనసేన మండల అధ్యక్షులు అతికాల శ్రీను, పిప్పర రవి కుమార్, భూపతి రాజు, రవి వర్మ, అబ్బిశెట్టి సత్తిరాజు, బొడ్డు పులిదిండి నాగరాజు, భావన మధు, కంటిపూడి సూర్యనారాయణ, సలాది కృష్ణ మూర్తి, పోతురాజు సంతాపం తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188